# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 276 | హైదరాబాద్ | మంగళవారం 28-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

ట్రంప్ వ్యాఖ్యలు.. గట్టి హెచ్చరిక జారీ చేసిన ఇరాన్

## హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్..

# రూ.7,042 కోట్లతో 'హెచ్-సిటీ'

- హైదరాబాద్ అభివృద్ధికి 'హెచ్-సిటీ' పేరిట ప్రభుత్వ కొత్త ప్రణాళిక
- మౌలిక వసతుల కోసం రూ.7,042 కోట్లకు పరిపాలనా అనుమతులు
- కేబీఆర్ పార్కు వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1,090 కోట్లు
- ముగింపు దశకు నల్గొండ ఎక్స్ రోడ్స్-ఐఎస్ సదన్ ఫ్లైఓవర్ పనులు
- పెండింగ్ పనుల పూర్తితో నగరంలో ట్రాఫిక్ రహిత ప్రయాణం లక్ష్యం 11లో



## మంత్రి ఉత్తమ్ పేరుతో

## రూ.1.70 కోట్ల

# భారీ స్కామ్..

- గ్రీన్ మెట్రో ఇన్‌ఫ్రాటెక్ సంస్థ డైరెక్టర్ బొడ్డు అశోక్‌ను బురిడీ కొట్టించిన బంగారు యాదవ్
- ప్రాజెక్టుకు లైన్ క్లియర్ చేస్తానని నమ్మబలికిన వైనం
- బంగారు యాదవ్ కోసం గాలిస్తున్న పోలీసులు 11లో





11లో

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
కోదండరాం, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదన్న అజారుద్దీన్

## బీఆర్ఎస్ ఓ 'చచ్చిన శవం'..

# కవిత పార్టీ అవసరమే లేదు



- చచ్చిన శవానికి ఎంత అలంకరణ చేసినా వేస్ట్ అన్న రేవంత్
- రాష్ట్రంలో కొత్త పార్టీ అవసరమే లేదని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ఉంటుందో, ఊడుతుందో అని ఎద్దేవా 11లో



## శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తాం

# రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

- త్వరగా శాంతినెలకొనేలా చేసేందుకు కృషి చేస్తామన్న పుతిన్
- ప్రజలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చికి హామీ
- రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్ విదేశాంగ మంత్రి

11లో

## మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం : ప్రధాని

- బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

11లో




2027 CENSUS OF INDIA
जनगणना से जन कल्याण

गृह मंत्रालय
भारत सरकार
सत्यमेव जयते

## మన జనగణన
# మన అభివృద్ధి

(జనగణన 2027 మొదటి దశ)
స్వయం-గణన (Self-Enumeration - SE) పై సాధారణ ప్రశ్నలు మరియు సమాధానాలు (పార్ట్-1)

### స్వయం-గణన (Self-Enumeration) అంటే ఏమిటి?

స్వయం-గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. దీని ద్వారా మీరు గణనదారుడి (Enumerator) కోసం వేచి ఉండకుండా, మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా SE పోర్టల్ (se.census.gov.in) లో నమోదు చేయవచ్చు.



- **స్వయం-గణన తప్పనిసరా?**
లేదు, ఇది అదనంగా కల్పించిన సౌకర్యం మాత్రమే. ఒకవేళ మీరు ఆన్‌లైన్‌లో చేయకపోతే, గణనదారుడు మీ ఇంటికి వచ్చి వివరాలను సేకరిస్తారు.
- **నేను స్వయం-గణనను ఏదైనా భాషలో చేయవచ్చా?**
ఈ సౌకర్యం హిందీ, ఇంగ్లీష్ మరియు 14 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.
- **స్వయం-గణన కోసం ఇంటర్నెట్ అవసరమా?**
అవును, పోర్టల్‌ని ఉపయోగించడానికి ఇంటర్నెట్ అవసరం.
- **నా సమాచారం సురక్షితమేనా?**
అవును, డేటా మొత్తం సురక్షితంగా ఎన్‌క్రిప్ట్ చేయబడి ప్రభుత్వ సర్వర్‌లలో భద్రపరచబడుతుంది.
- **SE ID అంటే ఏమిటి? దాని వల్ల ఉపయోగం ఏమిటి?**
వివరాలను సమర్పించిన తర్వాత, మీకు 11 అంకెల ప్రత్యేక SE ID వస్తుంది (SMS/ఈమెయిల్ ద్వారా కూడా పంపబడుతుంది). గణనదారుడు మీ ఇంటికి వచ్చినప్పుడు ఈ IDని వారికి చూపించాలి.
- **ఒకవేళ SE ID మర్చిపోతే ఏం చేయాలి?**
రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారా పోర్టల్ నుండి దానిని తిరిగి పొందవచ్చు.
- **స్వయం-గణన పూర్తి చేసిన తర్వాత కూడా గణనదారుడు వస్తారా?**
అవును, గణనదారుడు మీ ఇంటికి వచ్చి మీ SE IDని ఉపయోగించి వివరాలను సరిచూస్తారు.
- **నేను ఏవైనా పత్రాలను (Documents) అప్‌లోడ్ చేయాలా?**
ఎటువంటి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదు.
- **పోర్టల్‌లో సహాయం అందుబాటులో ఉందా?**
పోర్టల్‌లో యూజర్ గైడ్, ఫ్లోచార్ట్‌లు, ట్యుటోరియల్ వీడియోలు, FAQలు మరియు టూల్‌టిప్స్ అందుబాటులో ఉన్నాయి.

CBC 19108/13/0043/2627

టోల్ ఫ్రీ - 1855


మన బాధ్యతను నెరవేరుద్దాం, జనగణనలో పాల్గొందాం CensusIndia2027

భారత శక్తి

# మండే సూరీడు...

సూర్య భగవానుడు మండిపోతున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మూడు రోజుల క్రితం వరకు చల్లబడ్డ వాతావరణం.. ఒక్కసారిగా వేడెక్కింది. సోమవారం రాష్ట్రంలోనే నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. వేసవి కాలం ముందే వచ్చేసింది. మార్చి నెల ఆరంభం నుంచే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. మరో 2 నెలలు కష్టమేనని చెప్పింది. ప్రస్తుతం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఇక మే నెలలో నలభై ఐదు డిగ్రీలు దాటే అవకాశముందని అంచనా వేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.అనేక ప్రాంతాల్లో సాధరణం కంటే నాలుగైదు డిగ్రీలు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక వాడగాల్పులు కూడా ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ కొంత చల్లగాలులు వీస్తున్నా ఉదయం పది గంటల నుంచి మాత్రం వేడిగాలుల తీవ్రత ప్రారంభం అవుతుండటంతో వడదెబ్బ తగిలే అవకాశముందని వాతారణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుందని, ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా అనేక వ్యాధులు సంక్రమించే అవకాశముందని, డీహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రజలు తరచూ నీటిని తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు.తెలంగాణలోనూ హైదరాబాద్ నగరం ఉదయం పది గంటలకే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ప్రజలు ఇప్పటికే అనేక వ్యాధులు బారిన పడి ఆసుపత్రులలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు జలుబు, దగ్గు, ఒళు నొప్పుల వంటి వాటితో వస్తున్నారని, కొందరు జ్వరంతో స్పృహకోల్పోతున్నారని కూడా చెబుతున్నారు. ఎండల తీవ్రతకు వ్యాపారాలు దెబ్బతినడంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఆహార విషయాల్లో కూడా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీ సహా ఉత్తర భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ వీకెండ్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దిల్లీలోని కొన్ని ఏరియాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఎండల తీవ్రత పెరగడంతో అధికారులు ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాబోయే రెండు, మూడు రోజుల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా మధ్య, పశ్చిమ భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.వేసవికాలంలోని తీవ్రమైన ఎండలు ప్రాణాంతకంగా మారొచ్చు. తీవ్రమైన వేడి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవడమే కాకుండా ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం కావచ్చు.ఉత్తర, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు వారాంతంలో మరో 2-3 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని శుక్రవారం వాతావరణ శాఖ తెలిపింది.ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి పాఠశాలలకు దిల్లీ విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.బహిరంగ ప్రదేశాల్లో క్లాస్‌లు నిర్వహించకూడదని, ఎండలో జరిగే స్కూల్ అసెంబ్లీలను తగ్గించాలని లేదా ఇండోర్‌లో నిర్వహించాలని సూచించింది.పిల్లలు నీళ్లు తాగాలని గుర్తు చేసేందుకు ప్రతి 45-60 నిమిషాలకు ఒకసారి బెల్ మోగించాలని కూడా సూచించింది.2024లో భారత్ ఎదుర్కొన్న మూడింట ఒకవంతు వడగాల్పులకు వాతావరణ మార్పులే కారణమని ఆ ఏడాది మెడికల్ జర్నల్ లాన్సెట్ ప్రచురించిన ఒక రిపోర్టులో పేర్కొన్నారు.2024లో తీవ్రమైన ఎండల కారణంగా దాదాపు 247 బిలియన్ గంటల(24,700 కోట్ల గంటలు) పని సమయాన్ని కోల్పోయినట్లు, దానివల్ల 19,400 కోట్ల డాలర్ల ఆదాయం నష్టపోయినట్లు ఈ రిపోర్ట్ అంచనా వేసింది.ప్రధానంగా వ్యవసాయం, నిర్మాణరంగం వంటి సెక్టార్లు ప్రభావితమైనట్లు పేర్కొంది.ఎక్కువ సమయం పాటు తీవ్రమైన వేడికి గురవ్వడం వల్ల ఆరోగ్యంపై పలు దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.ఉష్ణోగ్రతలు పెరిగితే డీహైడ్రేషన్, వడదెబ్బ, గుండె సంబంధిత ఒత్తిడి, మరణం సంభవించే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే కార్మికుల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.వేడి ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 3 నుంచి 4 లీటర్లు నీరు తాగాలి. కాకరకాయ, దోసకాయ, సొరకాయ వంటి వాటర్ రిచ్ కూరగాయలు డైట్లో చేర్చుకోవాలి. ఇవి శరీరాన్ని కూల్‌గా ఉంచుతాయి. నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్‌మెలన్, మస్క్‌మెలన్ కూడా తీసుకోవచ్చు. ఇవి మీకు ఫ్రెష్ ఫీల్ ఇస్తాయి. బొప్పాయిని కూడా వేసవిలో తీసుకుంటే మంచిది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేసి.. శరీరాన్ని లైట్‌గా ఉండేలా చేస్తుంది.మజ్జిగ శరీరానికి చల్లదనం ఇచ్చి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం విటమిన్ సితో పాటు ఎలక్ట్రోలైట్స్ అందిస్తుంది. కొబ్బరి నీరు నేచురల్ ఎలక్ట్రోలైట్ డ్రింక్? అవుతుంది. వెంటనే ఎనర్జీ అందిస్తుంది. వేసవిలో ఎక్కువ మసాలాలు ఉండేవి కాకుండా లైట్ ఫుడ్స్ తీసుకుంటే మంచిది. అవి సులభంగా జీర్ణమవుతాయి.ఎండలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. కానీ బయటకు వెళ్లాల్సి వస్తే.. నీరు తీసుకెళ్లండి. ఎక్కువ సేపు ఎండలో ఉండొద్దు. లైట్, కాటన్ దుస్తులు వేసుకోండి. మధ్యాహ్నం 12 నుంచి 3 మధ్య బయటకు వెళ్లడం తగ్గించండి. అలాగే ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ఇవి డీహైడ్రేషన్, అలసట వంటివి తగ్గిస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా హెల్ప్ చేస్తాయి

# కొత్త లుక్ లో జగన్



విజయవాడ, ఏప్రిల్ 27,

వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు బయలుదేరారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు ఆయనకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అనుమతిని ఇచ్చింది. వాస్తవానికి ఈనెల 20వ తేదీ నుంచే పర్యటన ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఐదు రోజులు ఆలస్యంగా.. బెంగళూరు విమానాశ్రయం నుంచి విదేశాలకు ప్రయాణమయ్యారు. కోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ప్రకారం మే 15వ తేదీ వరకు ఆయన యూరప్‌లో గడపనున్నారు.ఈ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి డ్రెస్సింగ్ స్టైల్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఏపీలో రాజకీయ కార్యక్రమాల్లో ఉన్నప్పుడు వైట్ షర్ట్, ఖాకీ లేదా గోధుమ రంగు ప్యాంటు, సాధారణ చెప్పులతో అత్యంత నిరాడంబరంగా కనిపించే జగన్.. ఈసారి ట్రెండీ లుక్‌లో దర్శనమిచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఆయన జీన్ షర్ట్, జీన్ ప్యాంట్, షూస్, ఖరీదైన వాచీ ధరించి కనిపించారు. ఎయిర్‌పోర్టులోని ప్రయాణికులు, అభిమానులు జగన్ సరికొత్త అవతారాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, వీడియోలు తీసేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.జగన్ ఇలా కొత్త లుక్‌లో కనిపించటం ఇదే మొదటిసారి కాదని.. ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తన లుక్‌లో మార్పులు చూపిస్తుంటారని అభిమానులు చర్చించుకుంటున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో సూట్, షూ ధరించి స్టైలిష్‌గా కనిపించేవారని.. జగన్ ఇప్పుడు తన తండ్రి బాటనే అనుసరిస్తున్నారని వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే తమ నాయకుడు.. ఇలా రిలాక్స్‌డ్ మూడ్‌లో కనిపించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మే 15 వరకు సాగే ఈ వ్యక్తిగత పర్యటనలో ఆయన కుటుంబ సభ్యులతో సమయం గడపనున్నారు. పర్యటన ముగిసిన వెంటనే ఆయన తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కానున్నట్లు వైసీపీ శ్రేణులు వెల్లడిస్తున్నాయి.ఈసారి ఆయన పర్యటన కంటే, ఆయన వేసుకున్న బ్లూ డెనిమ్ డ్రెస్సుపై వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న హడావుడే ఇప్పుడు నెటిజన్లకు పెద్ద వినోదంగా మారింది. బెంగళూరు విమానాశ్రయంలో దిగిన ఆ ఫోటోలను పట్టుకుని, కూల్ లుక్ , స్టైలిష్ సీఎం అంటూ ఎలివేషన్లు ఇస్తున్నారు.వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఎంత కష్టపడి ఆ లుక్‌ని కొత్తగా ప్రొజెక్ట్ చేద్దామని చూస్తున్నా.. షార్ప్ ఐ ఉన్న నెటిజన్లు మాత్రం అసలు గుట్టు కనిపెట్టేశారు. జగన్ రెడ్డి వేసుకున్న ఆ డెనిమ్ షర్ట్, ప్యాంటు కొత్తవేమీ కావు. సరిగ్గా గత ఏడాది లండన్ టూర్ వెళ్లినప్పుడు కూడా ఆయన ఇవే బట్టల్లో దర్శనమిచ్చారు. పాత ఫోటోలను తీసి పక్కన పెడితే, డ్రెస్సింగ్ స్టైల్ లో ఇసుమంతైనా మార్పు లేదని తేలిపోయింది. బహుశా ఆయనకు ఆ బ్రాండ్ మీద ఉన్న మక్కువో లేక సింప్లిసిటీ అనిపించుకోవాలనే తాపత్రయమో కానీ, కొత్తగా ఏదో జరిగిపోయిందని బిల్డప్ ఇవ్వడం మాత్రం అతిగా అనిపిస్తోంది.గతంలో సంక్షేమ పథకాలు, బటన్ నొక్కుడు గురించి గప్పాలు కొట్టుకునేవారు. ఇప్పుడు చెప్పడానికి అవేమీ లేకపోవడంతో, చివరకు తమ నాయకుడి ఇటాలియన్ బ్రాండ్ షూలు, పాత డెనిమ్ డ్రెస్సుల మీద కూడా విశ్లేషణలు చేయాల్సి వస్తోంది. మా నాయకుడు బ్లూ డ్రెస్సులో అదిరిపోయాడు అని పోస్టులు పెట్టడం చూస్తుంటే, వైసీపీ దగ్గర అసలు రాజకీయ అజెండా ఖాళీ అయిపోయిందని, అందుకే ఇలాంటి డ్రెస్సింగ్ ఎలివేషన్ల మీద ఆధారపడుతున్నారని విశ్లేషకులు సెటైర్లు వేస్తున్నారు.

# పీఏగా ట్రాన్స్ జెండర్

గుంటూరు, ఏప్రిల్ 27,

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో వివక్షకు, అవమానాలకు గురౌతున్న ట్రాన్స్‌జెండర్‌కు అండగా నిలబడ్డారు గల్లా మాధవి. తన కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్‌కు ఉద్యోగం కల్పించి.. తన నిబద్ధతను మాటల్లో కాకుండా, చేతల్లో చేసి చూపించారు. ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించే దిశగా.. తన వ్యక్తిగత సహాయకురాలిగా ట్రాన్స్‌జెండర్‌ను నియమించుకుని సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద, రైళ్లల్లో ట్రాన్స్‌జెండర్లను గమనించినప్పుడు ఎందుకు వీరిలా ఉంటున్నారని తనకు అనిపించేదని గల్లా మాధవి చెప్తున్నారు. ఇదే విషయాన్ని వాళ్లను అడిగినప్పుడు సమాజంలో అందరూ తమను వెలివేసినట్లుగా చూస్తున్నారని.. తమను ఎవరూ ఆదరించటం లేదని తనతో చెప్పినట్లు తెలిపారు.ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. చదువు లేకపోవటంతో వారు వెనకబడుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే వీరిలోనూ కొంతమంది చదువుకున్న వారు ఉన్నారన్న గల్లా మాధవి.. ఇటీవల తిరుపతి పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ట్రాన్స్‌జెండర్లు తమకు వారి సమస్యలు చెప్పుకున్నారని అన్నారు. దీంతో వారికి ఏదైనా పరిష్కారం చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కుక్కల హక్కులు, వాటిని కాపాడాలని పోరాడే ప్రస్తుత రోజుల్లో ..ట్రాన్స్‌జెండర్ల కోసం మాత్రం ఆలోచించేవారు తక్కువయ్యారని గల్లా మాధవి అభిప్రాయపడ్డారు. ఏప్రిల్ ఆరో తేదీన ట్రాన్స్‌జెండర్ అయిన ఓ అమ్మాయి తన వద్దకు వచ్చి, తాను బీకాం చదువుకున్నానని, ఉపాధి కల్పించాలని కోరిందని.. దీంతో తన కార్యాలయంలో ఉద్యోగం కల్పించినట్లు గల్లామాధవి వివరించారు. ఇంకో నలుగురు వచ్చినా కూడా ఉద్యోగం కల్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు.మరోవైపు ట్రాన్స్‌జెండర్లకు కూడా మిగతా వారితో పాటుగా సమాజంలో గౌరవం, హోదా, సమానత్వం కావాలని గల్లా మాధవి ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు పింఛన్లు, ఇళ్లు అందిస్తూ వారికి అండగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి వెల్లడించారు.గల్లా మాధవి నిర్ణయం ఇతర ప్రజాప్రతినిధులకు ఒక 'గోల్డెన్ స్టాండర్డ్' అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. మానవత్వాన్ని చాటిచెబుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఆమెకు ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో సామాజిక న్యాయాన్ని చూపిస్తూ గల్లా మాధవి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో ఉన్న దృక్పథాన్ని మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గల్లా మాధవి ఈ సందర్భంగా వెల్లడించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద, రైళ్లలో వారు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయానని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ట్రాన్స్‌జెండర్ల సాధికారత కోసం ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

===============

# కొనసాగుతున్న ఇంధన కొరత

విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా లో ఇంధన కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా (హెచ్పీసీఎల్), (బిపిసిఎల్) డిపోల్లో డీజిల్ సరఫరా అంతరాయం ఏర్పడటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. విశాఖపట్నం నుంచి రావాల్సిన డీజిల్ తక్కువ మోతాదులో చేరుతున్నందున కొండపల్లి డిపోల్లో నిల్వలు తగ్గిపోయాయి. దీంతో అక్కడి నుంచి ప్రకాశం, ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాలకు సరఫరా కావాల్సిన డీజిల్ అరకొరగానే పంపిణీ అవుతోంది. డీజిల్ లోడింగ్ కోసం హెచ్పీసీఎల్, బిపిసిఎల్ డిపో ముందుకు వందలాది ట్యాంకర్ లారీలు చేరుకుని గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సరఫరా ఆలస్యం కారణంగా ట్రాన్స్పోర్ట్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇక పెట్రోల్ బంకుల యాజమాన్యాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రోజూ ఇండెంట్ పెట్టినా, రెండు మూడు రోజులకోసారి మాత్రమే డీజిల్ అందుతోందని చెబుతున్నారు. దీంతో బంకుల వద్ద డీజిల్ కోసం వాహనదారులు భారీగా క్యూ కడుతున్నారు. ప్రత్యేకంగా విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి పై పరిస్థితి మరింత తీవ్రమైంది. డీజిల్ కోసం లారీలు, కార్లు బంకుల ముందు బారులు తీరడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతోంది. ఇంధన కొరత త్వరగా పరిష్కరించకపోతే రవాణా, వ్యవసాయ రంగాలపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# వాకింగ్ ట్యాక్స్ ఆరోపణలు నిజం కాదు..

విశాఖపట్టణం, ఏప్రిల్ 27,

విశాఖపట్నంలో పార్కులలో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం దీనిపై క్లారిటీ ఇచ్చింది. విశాఖలో వాకింగ్ ట్యాక్స్ అనేది పూర్తిగా అవాస్తవమన్న ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం.. శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని.. కొంతమంది కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని క్లారిటీ ఇచ్చింది.ప్రస్తుత సోషల్ మీడియాలో యుగంలో నిత్యం ఎన్నో రకాల వార్తలు, వీడియోలు వైరల్ అవుతుంటాయి. అందులో కొన్ని వాస్తవాలు ఉంటే.. మరికొన్ని అబద్ధాలు, అసత్యాలు ఉంటుంటాయి. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ అయ్యింది. విశాఖపట్నంలో నడిస్తే కూడా పన్ను కట్టాలని.. మున్సిపల్ స్టేడియాలు, పార్కులలో నడవాలంటే రూ.720 చెల్లించాలంటూ నెట్టింట కొన్ని వార్తలు వైరల్ అయ్యాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం సహా పార్కులలో యూజర్ ఛార్జీలు చెల్లించాలంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం క్లారిటీ ఇచ్చింది.విశాఖపట్నం పార్కుల్లో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జీవీఎంసీ స్పష్టం చేసినట్లు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం వెల్లడించింది. ఈ అంశంపై కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. ప్రజల ఆరోగ్యం కోసం జీవీఎంసీ గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.35 కోట్లతో 45 పార్కులను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మరో రూ.30 కోట్లు ఖర్చు చేసి క్రీడా స్టేడియాలు, ఆట స్థలాలను ఆధునీకరించినట్లు తెలిపింది. విశాఖపట్నంలోని ఏ ఓపెన్ పార్కులోనూ ప్రస్తుతం వాకర్స్ నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని క్లారిటీ ఇచ్చిందిఅయితే శివాజీ పార్కులో మాత్రం గత పాతికేళ్లుగా రూ.5 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నారని.. మిగతా 180 పార్కులలో ఎలాంటి వాకింగ్ ఫీజు లేదని ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. రూ.18 కోట్ల వ్యయంతో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని.. దీనిని జీవీఎంసీ స్వయంగా నిర్వహిస్తోందని పేర్కొంది. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో వాకర్స్ కోసం తాగునీటి సౌకర్యం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారని.. దీని నిర్వహణ ఖర్చుల కోసం రోజుకు రూ.2 చొప్పున.. నెలకు రూ 60 , ఏడాదికి రూ.720 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు వెల్లడించింది.శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాల్లో ఈ స్వల్ప రుసుం చెల్లిస్తూ పెద్ద సంఖ్యలో ఈ సౌకర్యాలను ఉపయోగించుకుంటున్నారని.. కానీ ఎవరి నుంచి కూడా అభ్యంతరాలు రాలేదని స్పష్టం చేసింది. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని.. వాకింగ్ ట్యాక్స్ అనే ప్రచారాన్ని నమ్మవద్దని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పష్టం చేసింది.

# స్మార్ట్ సిటీగా గుంటూరు...

గుంటూరు, ఏప్రిల్ 27

గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.

చుట్టుగుంట సెంటర్ ? గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.

పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.గుంటూరు ? హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.

గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్స్‌ను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోదావరి జిల్లాల్లో డీజిల్ కొరత...



కాకినాడ, ఏప్రిల్ 27, (

హర్మూజ్ జలసంధిలో ఇరాన్, అమెరికా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఏపీలోనూ డీజిల్ సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. రోజురోజుకు ఆ దేశాల మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత ఏక్షణాన ఆయిల్ సంక్షోభం తలెత్తుతుందోనన్న భయం అన్ని రంగాల్లోనూ కనిపిస్తోంది. ఆయిల్ డీలర్లు ముందస్తుగా చెల్లింపులు చేస్తేనే బంకులకు డీజీల్, పెట్రోల్ సరఫరా చేస్తామన్న నిర్ణయంతో అటు ఆయిల్ సరఫరా దారులు, బంకుల యజమానుల మధ్య తలెత్తిన ఆర్థిక లావాదేవీల సమస్యలతో చాలా బంకుల్లో డీజీల్, పెట్రోల్ సరఫరా కానీ పరిస్థితి కనిపిస్తోంది. గత రెండు మూడు రోజులుగా ఉభయ గోదావరి జిల్లాల్లో చాలా బంకుల్లో డీజీల్ నిల్ అనే బోర్డులే దర్శనం ఇచ్చాయి.. ఇది ఒకింత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించి ప్రజల్లో పానిక్ పరిస్థితిలోకి నెట్టింది. డీజీల్ కొరత వస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో డీజీల్ విక్రయాలు జరుపుతోన్న బంకుల వద్ద డబ్బాలు పట్టుకుని బారులు తీరారు. భారీ వాహనాలు, లారీలు, టిప్పర్లు, కళాశాల బస్సులు కూడా బంకులకు వరుస కట్టాయి. మరో పక్క డీజీల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో కొందరు డీలర్ల కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఇదిలా ఉంటే రైతులు అవసరానికి మంచి డబ్బాల్లోనూ, ట్యాంకుల్లోనూ నింపి మరీ డీజీల్ ను కొనుగోళ్లు చేస్తున్నారు. ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతోన్న వాహనాలు, సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంతో అధికారులు స్పందించారు.. డీజీల్ కొరత ప్రస్తుతం లేదని, ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నారు.డీజీల్ కొరత ప్రభావం వ్యవసాయ, ఆక్వా, రవాణా రంగాలపై తీవ్రంగా ప్రభావం పడుతుందంటున్నారు. ఇప్పటికే చాలా బంకుల్లో డీజీల్ లభ్యత లేకపోవడంతో డీజీల్‌తో నడిచే వాహనాలు నిలిపివేసే పరిస్థితి పలు చోట్ల కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఉభయ గోదావరి జిల్లాలో రబీ కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. 95 శాతం కోతలన్నీ వరికోత యంత్రాల ద్వారానే జరుగుతుండగా డీజీల్ కొరత ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పది రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులు వరి కోతలను మరింత స్పీడ్ పెంచారు. ఉభయ గోదావరి జిల్లాకు ఆయువుపట్టు అయిన ఆక్వారంగం కూడా డీజీల్ కొరత గనుక జరిగితే తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. వేసవి కాలం కావడంతో విద్యుత్తు కోతలు తీవ్రంగా ఉంటాయని, జనరేటర్లకు డీజీల్ వినియోగం భారీగా అవసరం ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు తప్పవన్న ఆలోచనతో చెరువుల వద్ద డీజీల్ నిల్వలు ఉండేలా చూసుకుంటున్నారు. బంకుల వద్ద లారీలు, కళాశాల బస్సులు క్యూ కడుతుంటే డీజీల్‌తో నడిచే కార్లు, ఇతర వాహనాల డిక్కీల్లో అదనంగా డబ్బాలు తెచ్చుకుని మరీ డీజీల్ పట్టించుకుంటున్నారు. కొంత మంది ఆక్వా రైతులు 200 లీటర్లు సామర్థ్యం ఉన్న డబ్బాల్లో డీజీల్ పట్టించి ట్రాక్టర్లపై తరలించుకుపోతున్నారు.పెట్రోల్, డీజీల్ సరఫరా విషయంలో బంకుల యజమానులు ఆయిల్ డీలర్లకు ముందస్తుగానే చెల్లింపులు చేయాలన్న నిభందనల కొన్ని రోజులుగా అమలు చేస్తున్నారు. దీంతో కొన్ని బంకుల యజమానులు చెల్లింపులు ఆలస్యంగా చేయడం, కొన్ని బంకుల యజమానులు అసలు ముందస్తు డిపాజిట్‌లు చేయకపోవడం వల్ల చాలా బంకుల వద్ద డీజీల్ నిల్ బోర్డులు ఎక్కవగా కనిపిస్తున్నాయంటున్నారు. బంకుల వద్ద మాత్రం డీజీల్ నిల్ అనే బోర్డులు కనిపిస్తుండడంతో సామాన్య ప్రజలు, వాహన దారులు మాత్రం డీజీల్ కొరత వస్తుందన్న అనుమానంతో అవసరం లేకపోయినా అవసరానికి మించి కొనుగోళ్లు చేయడంతో గత మూడు రోజులుగా తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలో పలు బంకుల్లో డీజీల్ నిల్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి.ఆయిల్ బంకుల వద్ద తలెత్తుతోన్న ప్యానిక్ పరిస్థితులకు ప్రధాన కారణం కొన్ని రోజుల పాటు డీజీల్ దొరకదన్న ప్రచారమే కారణంగా కనిపిస్తోంది. దీని వల్ల డీజీల్ అవసరానికి మంచి కొనుగోళ్లకు వాహన దారులు ఎగబడుతున్నారు. పెట్రోల్ విషయంలో అయితే పెట్రోల్ తో నడిచే ద్విచక్రవాహనాలు, లైట్ మోటారు వెహికల్ తమ అవసరానికి మించి కొనుగోళ్లు చేసినా ఈ పెట్రోల్ కొరత ప్రభావం కేవలం రెండు మూడు రోజులు మాత్రమే కనిపిస్తుందని, ఎందుకంటే వారు నింపిన పెట్రోల్ వినియోగించుకున్నాకే మళ్లీ బంకుల వద్దకు వస్తారని, అయితే డీజీల్ విషయంలో మాత్రం భిన్నంగా ఉంటుందంటున్నారు. రవాణా రంగంలో భారీ వాహనాలకు ఎక్కువగా డీజీల్ అవసరం, వ్యవసాయ, ఆక్వా రంగానికి భారీగా వినియోగం ఉండడం వల్ల డీజీల్ కొరత ప్రభావం ఆయా రంగాలపై తీవ్రంగా పడుంతుంటని ఆందోళన వ్యక్తం అవుతుంది.డీజీల్ అవసరాలకు సరిపడా డీజీల్ నిల్వలున్నాయని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. డీజిల్ సరఫరాపై నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక కలెక్టరేట్‌లో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు మరియు జిల్లా పెట్రోల్ బంక్ డీలర్ల అసోసియేషన్ తో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ మరియు ఆక్వా రంగం అవసరాల దృష్ట్యా డీజిల్ కొరత అనే మాట వినపడకుండా డిమాండ్ సప్లైలు పాటిం చాలని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు ఉద్దేశ పూర్వకంగా నిల్వలను దాచినా లేదా కృత్రిమ కొరతను సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దనీ హెచ్చ రించారు.చమురు నిల్వలు నిండు కుంటాయనే భయంతో బంకుల వద్ద భారీగా క్యూ కట్టవద్దని వాహనదారులు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగో లు చేయాలన్నారు. పుకార్లను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయ న్నారు అంతర్జా తీయ ఉద్రిక్తతల సమయంలో చమురు సరఫరా లు నిలిచిపోతాయనే ప్రచారం లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఆయిల్ కంపెనీ వద్ద సరిపడా నిల్వలు అందు బాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని తెలిపారు.

# విజయసాయిరెడ్డి వ్యూహం ఏమిటీ

విజయవాడ, ఏప్రిల్ 27

నో పాలిటిక్స్..ఓన్లీ అగ్రికల్చర్ అన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి..పొలిటికల్ రీఎంట్రీపై ఔట్ రైట్ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. జులై నెలలో మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. ఏపీ పాలిటిక్స్‌లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన రాజకీయంగా ఆసక్తి పెంచుతోంది. అయితే ఇన్నాళ్లు వైసీపీ, జగన్ కోసమే సాయిరెడ్డి ఆరాటమంటూ టీడీపీ నేతలు విమర్శించుకుంటూ వచ్చారు. చంద్రబాబు డైరెక్షన్‌లో..బీజేపీ లైన్‌లో సాయిరెడ్డి గేమ్ ఆడుతున్నారంటూ వైసీపీ అటాక్ చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరి విమర్శలకు చెక్ పెట్టేలా సాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటన చేసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. అయితే సాయిరెడ్డి పార్టీ ప్రకటన వెనక అసలేం జరుగుతోంది? ఆయన చెప్తున్నట్లుగా ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందా.? అనేది హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో కూటమి వర్సెస్ వైసీపీ నెక్ట్స్ లెవల్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందంటూ..అటు వైసీపీ..ఇటు సీఎం చంద్రబాబు టార్గెట్‌గా సాయిరెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఒకవేళ సొంత కుంపటి పెట్టినా విజయసాయిరెడ్డి పార్టీని నడపగలరా.? ఆయన రాజకీయ లక్ష్యమేంటి.? ఏపీ పాలిటిక్స్‌లో సాయిరెడ్డి టార్గెట్ ఎవరినేది పొలిటికల్ ఇంట్రెస్టింగ్ ఎనాలిసిస్ అయిపోయింది.మరోవైపు సాయిరెడ్డి పార్టీ పెడతానంటూ ప్రకటన చేసిన సందర్భం కూడా సమ్‌థింగ్ డిఫరెంట్. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన ఇంట్లో సోదాలు చేశారు. ఈడీ రైడ్స్ అయిపోయాక



సాయిరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి పొలిటికల్ రీఎంట్రీపై క్లియర్ కట్ క్లారిటీ ఇవ్వడం వెనుక ఫ్రస్ట్రేషన్ ఉందా అన్న డిస్కషన్ నడుస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారారు. కీలక నిందితులు, వారి వ్యవహారాలన్నింటిపై సాయిరెడ్డే సిట్, ఈడీ అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు బయట టాక్ ఉంది. అయితే ఇక్కడే సాయిరెడ్డి హర్ట్ అయి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.తాను అప్రూవర్‌గా మారి..జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్నా..తన ఇంట్లో ఈడీ సోదాలు చేయడం సాయిరెడ్డిలో ఫ్రస్ట్రేషన్‌కు దారి తీయొచ్చన్న టాక్ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఈడీ రైడ్స్ అయిపోగానే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేసి ఉంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ సారి అటు వైసీపీకి, ఇటు చంద్రబాబు సరిసమానంగా ఇచ్చిపడేశారాయన. ఏపీలో వైసీపీ పని అయిపోయిదన్న సాయిరెడ్డి..టీడీపీకి ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరంటున్నారు. ఇంకోవైపు చంద్రబాబు అవినీతి అంటూనే..ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉంది..తాను పార్టీ పెడతానంటున్నారు. ఇంతకు విజయసాయిరెడ్డి కాన్ఫిడెన్స్ ఏంటి? ఆయన పార్టీ పెట్టడం పక్కానా? రాజకీయ పార్టీ పెట్టి నెట్టుకురాగలరా? అనేది కాలమే నిర్ణయించాలి.

# గూగుల్ డెటా సెంటర్ పూజకు అంతారెడీ

విశాఖపట్టణం, ఏప్రిల్ 27,

ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మకమైన గూగుల్ నిబంధనలకు లోబడి, స్థిరమైన ఇంధన వనరుల వినియోగంతో ఈ గ్రీన్ డేటా సెంటర్‌ను నిర్మించనున్నారు.భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా భావిస్తున్న ఈ ప్రాజెక్టులో




ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ భారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 28న అత్యంత వైభవంగా జరగనుంది. సుమారు 1.25 లక్షల కోట్ల రూపాయల అసాధారణ పెట్టుబడితో గూగుల్ తన అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ద్వారా ఈ కేంద్రాన్ని నెలకొల్పుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ హాజరుకానున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ , ఇతర పరిపాలనాపరమైన అనుమతులు దాదాపు పూర్తికావడంతో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. విశాఖపట్నం జిల్లాలోని అడవివరం, తర్లువాడ , అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి ప్రాంతాల్లో కలిపి మొత్తం 601.4 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ మూడు ప్రాంతాల్లోని స్థలాలను చదును చేసే పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. పర్యావరణ అదానీ ఇన్‌ఫ్రా భాగస్వామ్య సంస్థగా వ్యవహరిస్తోంది. ఈ డేటా సెంటర్ కేవలం సమాచార నిల్వకే పరిమితం కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధనలు, క్లౌడ్ కంప్యూటింగ్ , గ్లోబల్ టెక్ సర్వీసులకు ప్రధాన కేంద్రంగా మారుతుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ హబ్ ద్వారా ప్రత్యక్షంగా , పరోక్షంగా వేలాది మంది యువతకు సాఫ్ట్‌వేర్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.విశాఖపట్నం కేంద్రంగా రాబోతున్న ఈ ఏఐ హబ్ ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని ఐటీ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టును జూలై 2028 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నది గూగుల్ లక్ష్యం. దీని వల్ల ఏపీకి మరిన్ని అంతర్జాతీయ టెక్ కంపెనీలు తరలివచ్చే అవకాశం ఏర్పడటమే కాకుండా, రాష్ట్రాన్ని ఏఐ రాజధానిగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం వేగంగా కార్యరూపం దాల్చుతోంది.

# 1970 తర్వాత రాజ్యసభలో బీజేపీ మెజార్టీ


న్యూఢిల్లీ, ఏప్రిల్ 27,

దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 50 ఏళ్ల వరకు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. దీంతో ఆ పార్టీకి లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ ఉండేది అందుకే రాజ్యాంగాన్ని చాలాసార్లు సవరించింది. అయితే 1970 తర్వాత రాజ్యసభలో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ లేదు. కానీ ఇన్నేళ్ల తర్వాత లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా బీజేపీ పావులు కదుపుతోంది. తాజాగా బీజేపీ కొట్టిన దెబ్బకు రెండు పిట్టలు పడ్డాయి. ఒకటి ఆప్ పార్టీ దెబ్బతినగా, మరోవైపు బీజేపీ రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా కదులుతుంది. ఇది 2029 ఎన్నికలకు ముందస్తు రాజకీయ మలుపుగా మారింది.పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌కు రాజ్యసభలో పది మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో ఏడుగురు ఎంపీలు రెండు రోజుల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా వారు బీజేపీలో చేరారు. పార్టీ వ్యవస్థాపకులైన రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగింది. చద్దా ఉపనేత పదవి నుంచి తొలగించబడిన తర్వాత రాజీనామా చేసి, మరో ఆరుగురిని కూడా తీసుకెళ్లాడు. ఇది పార్టీ ఫిరాయింపు కాదని పూర్తి విలీనం' అని ప్రకటించారు. ఇప్పుడు ఆప్‌కు ముగ్గురు ఎంపీలు మాత్రమే మిగిలారు. ఇందులో ఇద్దరు పంజాబీలురాజ్యసభలో మొత్తం 245 సీట్లు ఉన్నాయి. 123 సీట్లు ఉంటే సంపూర్ణ మెజారిటీ ఉన్నట్లు బీజేపీకి నవంబర్ నాటికి 113 సీట్లు వస్తాయి. తాజాగా బీజేపీలో చేరిన ఆప్ ఎంపీలు కలుపుకుంటే బీజేపీ బలం 120కి చేరుతుంది. మెజారిటీకి మూడు సీట్లు అవసరం ఉంటుంది. మిత్రపక్షాలతో కలిపి 155 సీట్లు బీజేపీకి ఉంటాయి. విపక్షాలు కేవలం 90 సీట్లకు పరిమితం అవుతాయి. 1970 తర్వాత సొంత బలంతో మెజారిటీ సాధించే ఏకైక పార్టీగా బీజేపీ నిలుస్తుంది.పంజాబ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు ఆప్‌కు తాజా పరిణామం పెద్ద దెబ్బ. ఎంపీల విలీనం పార్టీ ఐక్యతను దెబ్బతీసింది. బీజేపీకి లోక్‌సభలో 240 సీట్లతో మెజారిటీ ఉంచుకుంటూ, రాజ్యసభలో కూడా ఆధిపత్యం సాధిస్తోంది. ఇది సంపూర్ణ కూర్పు, మార్పులు, చేర్పుల ద్వారా 2029కు మార్గం సుగమం చేస్తుంది. ఆప్‌లో అసంతృప్తి, కేంద్ర?రాష్ట్ర సంబంధాలు కీలక కారణాలు.బీజేపీ రాజ్యసభ మెజారిటీతో కీలక బిల్లులు సులభంగా ఆమోదం పొందుతాయి. ఆప్ పంజాబ్‌లో బలహీనపడుతుంది. ఇది జాతీయ రాజకీయాల్లో బీజేపీ డామినెన్స్‌ను బలోపేతం చేస్తుంది. ప్రతిపక్షాలకు కొత్త సవాల్‌గా మారుతుంది.

# వంట నూనెల ధరలకు రెక్కలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27,

ఇరాన్, అమెరికా– ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపాయి. ఆయా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతుండడంతో ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం వల్ల గ్లోబల్ సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి . యూరప్, ఆసియా దేశాలకు హోర్ముజ్ జలసంధి కీలక మార్గంగా ఉండటం వల్ల అక్కడ రవాణా అంతరాయం ఏర్పడితే ఇంధన సరఫరా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. దీనివల్ల ఆయిల్ ధరలు పెరగడమే కాకుండా, పరోక్షంగా అనేక నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడుతోంది. ఇంతకీ ఏయే వస్తువుల ధరలు పెరుగుతాయంటే?ఇరాన్ ఆధీనంలో ఉన్న హార్మోజ్ జలసంధి విషయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిని ఇరాన్ దేశం మూసివేత లేదా రవాణా పరిమితులు విధించిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి నౌకలు ప్రయాణించాలంటే టోల్ చెల్లించి రావడంతో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా కొన్ని దేశాలకు ఇంధన సరఫరా అయ్యే నౌకలపై టోలు ఫీజు వసూలు చేస్తుండడంతో ఆ దేశాలతో సంబంధం ఉన్న భారత్ పై ప్రభావం పడుతోంది. ఇంధణ కొరత కారణంగా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పామాయిల్ ఉత్పత్తి తగ్గినట్లు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు దేశాలు ప్రపంచంలోనే అతిపెద్ద పామాయిల్ ఉత్పత్తిదారులు కావడంతో అక్కడ ఉత్పత్తి తగ్గితే అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది.భారతదేశంలో వినియోగించే వంటనూనెల్లో సుమారు 40 శాతం పామాయిల్ వాటా ఉంది. ఇది తక్కువ ధరలో




అందుబాటులో ఉండటం వల్ల విస్తృతంగా వినియోగంలో ఉంది. అయితే సరఫరా తగ్గడంతో పామాయిల్ ధరలు పెరిగితే దాని ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడుతుంది. వంటనూనెల ధరలు పెరగడం వల్ల గృహ వ్యయాలు గణనీయంగా పెరిగే ప్రమాదం ఉంది.ఇది కేవలం వంటనూనెలకే పరిమితం కాకుండా అనేక ఫుడ్ ఉత్పత్తులపై ప్రభావం చూపనుంది. పామాయిల్‌ను అధికంగా ఉపయోగించే చిప్స్, బేకరీ ఐటమ్స్, ఐస్ క్రీమ్స్, చాక్లెట్లు వంటి ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే ద్రవ్యోల్బణం భారంతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉంది.అదే విధంగా పామాయిల్ ఆధారంగా తయారయ్యే సబ్బులు, కాస్మొటిక్స్ మరియు ఇతర పర్సనల్ కేర్ ఉత్పత్తుల ధరలు కూడా పెరగనున్నాయి. తయారీ ఖర్చులు పెరగడంతో కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశముంది. దీంతో రోజువారీ అవసరాల ఖర్చు మరింత పెరిగే పరిస్థితి కనిపిస్తోంది.యుద్ధ ప్రభావం కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ఆహార, వినియోగ వస్తువులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల వరకు విస్తరిస్తోంది. సరఫరా గొలుసులు సవ్యంగా కొనసాగకపోతే ద్రవ్యోల్బణం మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ దిగుమతులు, నిల్వలు పెంపు వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది.

====================

# కొత్త పార్టీకి స్పేస్ ఉందా...

హైదరాబాద్, ఏప్రిల్ 27,

టీఆర్ఎస్ మాజీ నేత, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ ముద్దుల కూతురు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెట్టారు. ముందుగా చెప్పినట్లే టీఆర్ఎస్(తెలంగాణ రాష్ట్ర సేన) పేరుతో పార్టీ ప్రకటించారు. మునీరాబాద్‌లో నిర్వహించిన సభలో పార్టీ పేరు జెండా, ఎజెండా ప్రకటించారు. ఇదే వేదికగా శ్రీకృష్ణుడి



భగవద్గీత ప్రేరణతో 'పొలిటికల్ పాంచజన్యం' పేరుతో ఐదు ముఖ్య హామీలను ప్రకటించారు. పాంచజన్యంలో తొలి హామీగా కవిత అందరికీ ఉచిత విద్యను ప్రకటించారు. ప్రభుత్వ?ప్రైవేటు వ్యవస్థలతో సంబంధం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందరికీ ఉచిత విద్య అందిస్తామని ప్రకటించారు. ఇది తల్లిదండ్రుల భారాన్ని తగ్గించి, విద్యా ప్రవేశాన్ని సమానత్వంగా చేస్తుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నాయి. అయితే కొన్ని వ్యాధులకే ఇది వర్తిస్తుంది. దీంతో వైద్యం ఈ రోజుల్లో భారంగా మారిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేలా అందరికీ, అన్ని వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించారు. ఏ ఆసుపత్రిలోనైనా, ఎంతటి ఖరీదైన చికిత్స అయినా ఉచితంగా అందేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న పేదలకు గొప్ప ఆశాకిరణం. అనేక ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నాయి. కేంద్రం కూడా పీఎం కిసాన్ పేరుతో ఆర్థికసాయం చేస్తుంది. అయితే కవిత ఇలా పెట్టుబడి సాయం ప్రనకటించకుండా కుల వృత్తులను కాపాడతామని, రైతుని రాజుగా మార్చుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ సంస్కరణలు, మద్దతు ధరలు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక యువతను ఆకట్టుకునేలా ఉపాధికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేలా ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రభుత్వంవే గ్యారంటీగా ఉండి రుణాలు ఇస్తామని తెలిపారు. ఇక ఉద్యోగాలు చేయడానికి ఒకే నోటిఫికేషన్‌తో ఏడాదిలో 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ఇక చివరి హామీగా సామాజిక న్యాయాన్ని ప్రకటించారు. అందరికీ సమన్యాం చేయడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% సీట్లు, ఎస్సీ/ఎస్టీ/బీసీలతోపాటు అగ్రవర్ణ పేదలకు న్యాయం. ఇది సామాజిక సమతుల్యతను పెంచుతూ, అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలిగా కవిత పార్టీ ఆవిర్భావ సభలో తనను తాను అమ్మగా ప్రమోషన్ చేసుకున్నారు. ప్రతీ హామీ ముందు అమ్మగా తనకు తెలుసు.. బిడ్డల బాధ తల్లికి తెలుసు అంటూ పదే పదే మాట్లాడారు. తద్వారా తెలంగాణలో ఇకపై తనను కవితక్కగా కాకుండా కవితమ్మగా పిలిచేలా ప్రమోట్ చేసుకున్నారు. అమ్మతనంతో పనిచేస్తానని తెలిపారు. పాంచజన్యం ఎజెండా విద్య, ఆరోగ్యం, రైతులు, యువత, సామాజిక న్యాయం అంశాలపై దృష్టి సార్వత్రికంగా ఆకట్టుకునేలా ఉంది. టీఆర్ఎస్ నుంచి విడిపోయిన కవితకు ఇది బలమైన రీఎంట్రీ స్ట్రాటజీ. అయితే, అమలు సామర్థ్యం, ఆర్థిక మూలాలు, పోటీ పార్టీల సవాళ్లు కీలకం. తెలంగాణ ఓటర్లు ఈ 'గీతా ప్రేరణ'ను ఎలా స్వీకరిస్తారో రాబోయే ఎన్నికల్లో తేలనుంది.

# లవ్ జిహాదీ ప్రమోషన్ వెనుక చాంగూర్ బాబా

లక్నో ఏప్రిల్ 27,

చాంగూర్ బాబా.. ఆరు నెలల క్రితం ఈ పేరు మార్మోగింది. దేశ వ్యాప్తంగా సంచలనంగా, చర్చనీయాంశంగా మారింది. ఉత్తరప్రదేశ్ బలరాంపూర్‌కు చెందిన చాంగూర్ బాబా లవ్ జిహాద్ కుట్రలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. విదేశాల నుంచి వందల కోట్ల ఫండింగ్‌తో ఉత్తర భారత్‌లో మత మార్పిడి ఆపరేషన్లు నడిపినట్టు ఆరోపణలు ఉన్నాయి. చివరకు పోలీసులకు పట్టుపడ్డాడు. విచారణ జరుగుతోంది. ఏటీఎఫ్, ఈడీ చార్జిషీట్ దాఖలుకు సిద్ధమవుతున్నాయి. జలావుద్దీన్ అలియాజ్‌గా పుట్టి, 'చాంగూర్ బాబా'గా చెలామణి చేసుకున్నాడు. బలరాంపూర్‌లో మదరసా, ఆశ్రమాలు నడుపుతూ విదేశీ డొనేషన్లు సేకరించాడు. ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాల నుంచి వచ్చిన డబ్బుతో యువతను టార్గెట్ చేసి లవ్ జిహాద్ నెట్‌వర్క్‌ను విస్తరించాడు. హిందూ అమ్మాయిలను లవ్ ట్రాప్‌లలో పడగొట్టి మత మార్పిడి చేయించిన ఘటనలు ఎక్కువగా నమోదయ్యాయి. 2025 చివరలో ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ టీం తనిఖీల్లో పట్టుపడ్డాడు. ఈడీ కూడా మనీ లాండరింగ్ దర్యాప్తులో విదేశీ ఖాతాలు, ఆస్తులు బయటపడ్డాయి. అయితే ఇటీవల చాంగూర్ బాబా తనపై కేసు కొట్టడానికి స్పెషల్ కోర్టులో పిటిషన్ వేశాడు, కానీ కోర్టు దానిని తిరస్కరించింది. దీంతో యాంటీ టెర్రరిస్ట్ ఫోర్స్, ఈడీ అలర్ట్ అయ్యాయి. చాంగూర్‌బాబాపై 1400 పేజీల చార్జిషీట్ తయారు చేశాయి. ఇందులో 50కి పైగా సాక్ష్యాలు, 200+ వీడియోలు, ఫైనాన్షియల్ ట్రాకింగ్ ఉన్నాయి. చార్జ్‌షీట్ అన్‌లాఫుల్ అక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద ఫైల్ చేయబడింది. విదేశీ ఫండింగ్‌తో మత మార్పిడి, టెర్రర్ లింకేజ్‌లు నిరూపితమైతే జీవిత ఖైదు ఖాయం. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా




పరిగణించబడుతోంది. యూపీ ప్రభుత్వం ఇలాంటి కేసుల్లో గట్టి వైఖరి పట్టుకుంటోందిఇది రాజకీయంగా కూడా ప్రభావం చూపుతుంది. ఈ కేసు హిందూ సమాజంలో చాంగూర్ బాబా పేరును శాశ్వతంగా గుర్తించేలా చేసింది. ఉత్తర భారత్‌లో మత మార్పిడి కుట్రలపై అవగాహన పెరిగింది. ప్రభుత్వ యాగాలు విజయవంతమైతే, ఇలాంటి అంతర్జాతీయ నెట్‌వర్క్‌లు బలహీనపడతాయి. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు, ఆస్తుల జప్తు జరగవచ్చు.

# కేసీఆర్ ఫీల్డ్ ప్లాన్

హైదరాబాద్, ఏప్రిల్ 27,

అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇక స్పీడ్ పెంచాల్సిందే. ఇటు అధికార కాంగ్రెస్‌ను..ఇటు కవిత పార్టీని టార్గెట్ చేస్తూ దూకుడు పెంచాల్సిందేనని డిసైడ్ అయిందట గులాబీ పార్టీ. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని గులాబీ బాస్ డిసైడ్ చేశారట. కేసీఆర్ కీలక నిర్ణయాలు ప్రకటించబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ నేపథ్యంలో ఊహించని మార్పులు ఉండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక పోరుబాటే అంటోంది బీఆర్ఎస్. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల గడుస్తుండటంతో..ఇంక స్పీడును పెంచేందుకు సమూల మార్పులకు సిద్ధమవుతోంది. పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్న ఈ మీటింగ్ చాలా కీలకమైందిగా చెబుతున్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిగ్ డెసిషన్స్ తీసుకోబోతున్నారన్న టాక్ నడుస్తోంది. పార్టీ పేరు టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణంపై అధినేత కేసీఆర్ పూర్తిగా దృష్టి పెట్టలేదు. చాలా కాలంగా పార్టీ కమిటీల ఏర్పాటు పూర్తిస్థాయిలో జరగలేదు. 2022లో ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీగా మార్చిన కేసీఆర్ వెంటనే అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు ఎలక్షన్స్ బిజీలో ఉండిపోయారు. దీంతో కమిటీల నియామకం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పుడు ఎన్నికలకు ఇంకా రెండేళ్ల టైమ్ మాత్రమే ఉండటంతో..పార్టీ బలోపేతంపై కేసీఆర్ సీరియస్ ఫోకస్ చేసినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం పార్టీకి జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయిలో కొంత మంది ప్రధాన కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. దీంతో కొత్త కమిటీల నియామకం తప్పనిసరని భావిస్తున్నారట.



రెండు మూడు నెలల్లో కచ్చితంగా కమిటీలన్నీ నియమించాలన్న ప్లానింగ్‌లో ఉన్నారట. సభ్యత్వ నమోదు తర్వాత పూర్తిస్థాయిలో కమిటీల ఏర్పాటుపై ఫోకస్ చేస్తారట. ఇక పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలవడంతో..నెగెటివ్ సెంటిమెంట్‌గా ఫీల్ అవుతున్నారట. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాతే పార్టీ అధికారం కోల్పోయిందని, నేతల చుట్టూ కేసులు విచారణలు అంటూ కష్టాలు మొదలయ్యాయనే చర్చ పార్టీలో ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ పేరును మళ్లీ బీఆర్ఎస్ నుంచి టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ పెరుగుతూ వస్తోంది. దీంతో పార్టీ పేరు మార్పుపై బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ కీలక సమావేశంలో పార్టీ పేరు మార్పుపై కేసీఆర్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు. ఇక కవిత పార్టీ ఏర్పాటు..టీఆర్ఎస్ పేరు..ఈ అంశాలపై కేసీఆర్ రియాక్ట్ అవుతారా లేదా అన్నది కూడా ఇంట్రెస్టింగ్‌గా మారింది. కవిత నేరుగా కేసీఆర్‌నే టార్గెట్ చేయడంతో..క్యాడర్, లీడర్లలో కాన్ఫిడెన్స్ నింపేందుకు గులాబీ బాస్ స్పందిస్తారా? ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది చూడాలి.

# సర్కార్ కంట్రోల్ లోకి మెట్రో...

హైదరాబాద్, ఏప్రిల్ 27,

హైదరాబాద్ మెట్రో రైల్ పై తెలంగాణ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంది. ఎల్ అండ్ టీ 100శాతం ఈక్విటీ వాటాలను స్వాధీనం చేసుకుంది. ఈ నెల 30 నాటికి 15వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని నిర్ణయించింది. దీంతో మెట్రో ఇక సర్కార్ పరిధిలోకి వచ్చింది. నగరవాసులు ప్రధాన రవాణ వ్యవస్థ అయిన హైదరాబాద్ మెట్రోపై ఇక పూర్తి అధికారాలు సర్కార్ కే చెందనున్నాయి. మెట్రో నిర్వహణ, యాజమాన్య బదిలీ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కొత్త బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో భవిష్యత్ ప్రణాళికలు, విస్తరణ, నిర్వహణ బాధ్యతలను ఈ కొత్త బోర్డు పర్యవేక్షించనుంది. ఇందుకోసం జీవో నెంబర్ 128 విడుదల చేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ నూతన చైర్మన్ గా సీఎస్ రామకృష్ణరావును ప్రభుత్వం నియమించింది. సర్ఫరాజ్ అహ్మద్ ను ఎండీగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, డీజీపీ శివధర్ రెడ్డి, సర్ఫరాజ్ అహ్మద్, అశోక్ రెడ్డి, జితేశ్ వి పాటిల్ ను నియమించింది. మేనేజింగ్ డైరెక్టర్ గా శివేంద్ర ప్రతాప్ ను నియమించింది. మెట్రోను మరింత లాభసాటిగా మార్చడం, రెండో దశ విస్తరణ పనులను వేగవంతం చేయడంపై కొత్త బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు దృష్టి సారించనున్నారు. మెట్రో నిర్వహణలో ఎల్ అండ్ టీ సంస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు, రాయితీలకు సంబంధించిన వివాదాలకు ఈ నిర్ణయంతో తెరపడనుంది. ఈక్విటీ బదిలీ ద్వారా మెట్రోపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ లభించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఎల్ అండ్ టీకి సంబంధించిన 15వేల కోట్ల రూపాయల వాటాను కొనుగోలు చేసేందుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐఎఫ్ఆర్ సీ నుంచి 13వేల 615 కోట్ల రూపాయలను ప్రభుత్వం రుణంగా తీసుకోనుంది. ఈ మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితిలో తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పని చేస్తున్న పలువురు ఉద్యోగులను ఏడాది పాటు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మెట్రో



పగ్గాలను చేతుల్లోకి తీసుకున్నందున, పాలనా పరమైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ మెట్రో బోర్డును కొత్తగా పునర్వ్యవస్థీకరిస్తూ కీలక అధికారులను నియమించింది. మెట్రో బోర్డు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును ప్రభుత్వం నియమించింది. ఇన్నాళ్లు ప్రైవేట్ యాజమాన్యం పర్యవేక్షణలో ఉన్న బోర్డు, ఇప్పుడు సీనియర్ ఐఏఎస్ అధికారుల కనుసన్నల్లో పనిచేయనుంది. బోర్డు డైరెక్టర్లుగా రాష్ట్రానికి చెందిన అత్యున్నత స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఐటీ , పరిశ్రమల శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, వికాస్ రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిలను బోర్డు సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారిని బోర్డులోకి తీసుకోవడం ద్వారా మెట్రో భద్రత , శాంతిభద్రతల పరంగా కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ప్రభుత్వ ఈ నిర్ణయం వల్ల మెట్రో చార్జీల నియంత్రణ, రాయితీలు, భవిష్యత్తు పొడిగింపు పనుల్లో వేగం పెరిగే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ సంస్థ మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని భావిస్తున్న తరుణంలో, ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగి ప్రాజెక్టును హస్తగతం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామంతో గ్రేటర్ హైదరాబాద్ వాసులకు మరింత మెరుగైన రవాణా సేవలు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# మేడిపల్లి పరిధిలో వరుస చోరీలు?

## ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి దోపిడీ

మేడ్చల్ ఏప్రిల్ 27,

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా రెండు చోరీ ఘటనలు వెలుగుచూసి స్థానికులను ఆందోళనకు గురిచేశాయి. గుర్తు తెలియని దొంగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు, విలువైన వస్తువులను దోచుకెళ్లిన ఘటనలు నమోదయ్యాయి. మొదటి ఘటనలో చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న పల్సం కార్తీక్ కుమార్ (26) తన తల్లితో కలిసి ఏప్రిల్ 25న స్వగ్రామానికి వెళ్లగా, ఏప్రిల్ 26 ఉదయం పొరుగువారి ద్వారా ఇంటిలో చోరీ జరిగినట్లు సమాచారం అందింది. ఇంటికి చేరుకున్న అతను ప్రధాన తలుపు తాళాలు పగులగొట్టబడ్డాయని గమనించాడు. బెడ్‌రూమ్‌లోని బీరువా నుండి సుమారు 20 తులాల వెండి, 5 గ్రాముల బంగారు ఉంగరం, 43 అంగుళాల ఎంఐ టీవీ, నగదు రూ.18,000 దొంగిలించబడినట్లు గుర్తించారు. రెండో ఘటనలో పర్వతాపూర్‌లో నివసిస్తున్న ఆకుల మధుసూదన్ (41) ఏప్రిల్ 24న బంధువుల మరణ కార్యక్రమానికి వెళ్లి, ఏప్రిల్ 26న తిరిగి వచ్చాడు. ఇంటి వెనుక తలుపు పగులగొట్టబడి ఉండగా, లోపల సామగ్రి అస్తవ్యస్తంగా కనిపించింది. బెడ్‌రూమ్ అల్మారాలు తెరిచి, సుమారు 30 తులాల వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయి. ఈ రెండు ఘటనలపై బాధితులు ఫిర్యాదు చేయడంతో మేడిపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రాంతంలో వరుస చోరీలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఇంధన కోరత

రంగారెడ్డి ఏప్రిల్ 27,

రాజేంద్రనగర్, శంషాబాద్ గండిపెట్,పలు ప్రాంతాలలో పెట్రోల్ కష్టాలు ప్రజలను వేధిస్తున్నాయి. ఎక్కడ చూసిన పెట్రోల్ బంకుల్లో నోస్టార్ బోర్డులు కనిపించడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు ఎదురవుతుంది . గత రాత్రి నుండి పెట్రోల్ బంకులలో పెట్రోల్ లేకపోవడంతో బంకులను మూసివేశారు . దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని బంకులలో పెట్రోల్ అందుబాటులో ఉండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకుల వద్ద బారులు తిరుతున్నారు

# తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అండగా నిలిచిన రేగొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

## -రూ.15 వేలు ఆర్థిక సాయం.

రేగొండ,ఏప్రిల్ 27 (భారత శక్తి): భూపాలపల్లి జిల్లా రేగొండ మండల ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి రూ.15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలం లోని కోటంచ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ అబ్బ నాగరాజు తండ్రి పబ్బ రవి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పబ్బా రవి అనారోగ్యంతో మృతిచెందిన ఫోటోగ్రాఫర్ తండ్రికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రేగొండ మండల అసోసియేషన్ తరపున రూ.15,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి ఎల్దండి రాకేష్, రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కోశాధికారి బండి కమలాకర్, సభ్యులు మల్లెబోయిన స్వామి, చుక్క ప్రశాంత్, సామల సురేందర్ రెడ్డి, బైకానీ విజేందర్, సిద్ధ రాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నవరాత్రోత్సవాల్లో భాగంగా వైభవంగా స్వామి వారి చందనోత్స వము



జగిత్యాల, ఏప్రిల్ 27 (భారత శక్తి ప్రతినిధి):జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆరవ రోజు సందర్భంగా ఉదయం స్వామివారికి పురుష సూక్తం, శ్రీ సూక్తం, కల్పోక్త విధానాలు, సహస్రనామార్చన, పంచోపనిషత్తుల పారాయణంతో స్వామివారి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో వైభవంగా జరిగింది. తదుపరి యోగ, ఉగ్ర నరసింహ స్వామి వార్లను చందనంతో ప్రత్యేకంగా అలంకరించి చందనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జక్కు రవీందర్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ప్రధాన అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు,అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి.

## -పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, ఏప్రిల్ 27 (భారత శక్తి ప్రతినిధి):ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ లు, ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం బిలి63లిబి ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం లిజనాభ లెక్కల - స్వీయ గణన -2027 పై జిల్లా స్థాయి అధికారులకు డెమో క్లాస్ నిర్వహించారు. ఈరోజు సాయంత్రం ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరు



సెల్ఫ్ ఏనుమిరేషన్ చేయాలని సూచించారు. తదుపరి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఈ వారం బాలల పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు తునికి గ్రామంలో అపశృతి



మెదక్ జిల్లా, ఏప్రిల్ 27(భారత శక్తి న్యూస్):

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు జెండా ఆవిష్కరణ చేయడానికి వెళ్ళగా అపశృతి చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు బీ ఆర్ఎస్ పార్టీ గద్దెను కూల్చివేయడం జరిగింది. దీంతో తునికి గ్రామంలో తీవ్ర ఉధృత వాతావరణం నెలకొంది. టిఆర్ఎస్ పార్టీ గద్దెను కూల్చింది ఎవరని ఆరా తీయగా కాంగ్రెస్ కార్యకర్తలైన తలారి భూపాల్. ఆరెగూడెం శ్రీశైలం. మరో ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ గద్దర్ కూల్చినట్లు విశ్వాసనీయ సమాచారం. దీంతో బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం తో పాటు తోపులాట జరిగింది. విషయం తెలిసిన వెంటనే నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి. నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి. లు పోలీస్ బలగాలతో ఘటన స్థలానికి చేరుకొని ఇరు పార్టీల కార్యకర్తలను చల్ల చెదురు చేసి ఉద్రిక్త వాతావరణం శాంతింప చేశారు. కాగా తునికి గ్రామంలో చర్చి వద్ద గత 15 ఏళ్ల క్రితం బి ఆర్ఎస్ పార్టీ గద్దన నిర్మించి ప్రతి ఏటా పార్టీ ఆవిర్భవ దినోత్సవ రోజు పార్టీ జెండాను ఆ ఆవిష్కరి చేసేవారు. గజ్జ స్థలం ఆరెగూడెం శ్రీశైలం తలారి భోపాల్ కు చెందిన బిఆర్ఎస్ గద్దెను కూల్చి వేశామని వారు తెలిపారు. ప్రస్తుతం వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కొనసాగుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, ఎస్ ఐ రంజిత్ కుమార్ రెడ్డి లు దర్యాప్తు చేస్తున్నారు.

# రేపాక పల్లె గ్రామ ప్రజల సౌకర్యంకు స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు శ్రీకారం.

## -సర్పంచి చేరి వీరన్న కు గ్రామస్తుల అభినందనలు.

రేగొండ,ఏప్రిల్27(భారత శక్తి): నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్లు ప్రజల సౌకర్యాలను మెరుగుపరచడంలో చూపుతున్న చొరవపట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు. రేగొండ మండలం రేపాకపల్లె గ్రామ ప్రజల సౌకర్యార్థం రెండు కిలోమీటర్ల మేర రాత్రిపూట ప్రయాణం చేసి తిరుగు ముఖం పట్టిన ప్రజలకు విద్యుత్తు స్తంభాలు నెలకొల్పి వీధిలైట్లు ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ చేరి వీరన్న ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచి చేరి వీరన్న ఆధ్వర్యంలో పాలకవర్గం సమావేశంలో గ్రామస్తులకునర్సింగాపూర్ బస్టాండ్ నుండి రేపాక పల్లె వరకు విద్యుత్ కరెంటు పోల్లు సిట్ లైట్ కోసం వైరు లైన్ ల ఏర్పాట్లకు విద్యుత్తు అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేరి వీరన్న మాట్లాడుతూ ప్రజలు రాత్రి పూట నర్సింగాపూర్ బస్టాండ్ వద్ద దిగి రేపాక పల్లె కు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే



స్పందించి సిట్ లైట్ పేటిస్తునాడు. రోడ్డు పక్క నుంచి స్తంభాలను ఏర్పాటు చేసి లైట్ల సౌకర్యం కల్పిస్తున్నారు. సర్పంచి చేరి వీరన్న , ఉప సర్పంచ్ సాంబయ్య, వార్డు సభ్యులు మౌనిక మల్లేష్ , ఎలక్క కుమార్ దగ్గరుండి పనులు చేయించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా జర్నలిస్ట్ జాక్ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్

## - పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (భారత శక్తి):ములుగు జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు జర్నలిస్టుల యూనియన్లకు అతీతంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించి కమిటీని



ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్ రావు, కో-కన్వీనర్లుగా పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సలహాదారులుగా బోయినపల్లి శ్రీధర్ రావు, జాలిగం శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇప్పించడమే కాకుండా అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులు యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరు కమిటీలో చేరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న రోజులలో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పాత్రికేయులు బేతి సతీష్, చుంచు రమేష్, సంగ రంజిత్, చల్ల గురుకుల రాజు, ఎనగందుల శంకర్, కేతిరి బిక్షపతి, గట్టు ప్రశాంత్, గజ్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2బిహెచ్ కే హౌసింగ్ పథకాల పురోగతిపై తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో కీలక సమీక్ష సమావేశం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 27: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2బిహెచ్ కే హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.

సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, 2బిహెచ్ కె పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు.




ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదగాని సోమన్నగౌడ్

జనగామ జిల్లా (భారత శక్తి)ఏప్రిల్ 27:

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ వాస్తవ్యులు శ్రీమతి దేవరకొండ శ్రీదేవి, శ్రీనివాస్ చారి దంపతుల కుమారుడు కిరణ్ కుమార్ లయల రిసెప్షన్ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్నగౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట పంజాల యాక స్వామి,పంజాల వెంకన్న, పాల శ్రీనివాస్, పంజాల సందీప్ మరియు పంజాల భావేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(భారత శక్తి) సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మీతో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పనుల పురోగతిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(భారత శక్తి) హిమాయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుతున్న సమీక్షలో పాల్గొన్న ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు, రెవిన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో దత్తత సహాయ కేంద్రం ప్రారంభం




కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 27: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది.

దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు, కౌన్సెలింగ్‌పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డిడబ్ల్యూఓ), జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసిపిఓ), శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

# బంద్ పాటించిన రేగొండ ఫర్టిలైజర్ యజమానులు

రేగొండ,ఏప్రిల్27(భారత శక్తి): రాష్ట్ర ఫర్టిలైజర్ అసోసియేషన్ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు స్వచ్ఛంద బంద్ పాటించారు.రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్ రావు, కోశాధికారి సిద్ది నాగరాజు ల ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు రేగొండ మండలం అసోసియేషన్ అధ్యక్షులు వడ్లకొండ మల్లికార్జున్ గౌడ్ కమిటీ నిర్ణయం మేరకు సంపూర్ణ మద్దతు లో పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశం లో ఆల్ ఇండియా ఆగ్రో ఇన్పుట్ డీలర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎరువుల ఉత్పత్తిదారులు



ఫర్టిలైజర్స్ సరఫరాపై ఎఫ్ .ఓ .ఎల్ ఇవ్వాలని, ఎలాంటి లింకు ప్రొడక్ట్స్ లేకుండా ఫర్టిలైజర్స్ సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని, మండలాల్లోని, గ్రామాల్లోని అన్ని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలరు మిత్రులందరూ తమ తమ దుకాణములను సోమవారం ఒక్కరోజు పూర్తి గా బంద్ చేసి సంపూర్ణ మద్దతును రేగొండ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించామని మల్లికార్జున గౌడ్ తెలిపారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ జిల్లా (భారత శక్తి)ఏప్రిల్ 27:

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కోతి ప్రవీణ్, ఎల్లేష్,రామ్మూర్తి,మోహన్, కాశీమ్,కేకు కట్ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు .పార్టీతరుపున గ్రామ శాఖ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు బిక్షపతి,బీరప్ప, సతీష్, నర్సయ్య, శ్రవణ్, షబ్బు మరియు గ్రామ నాయకులు



ఇంద్రస్వామి, చింత నరేష్,ప్రభాకర్, యాకస్వామి వల్లపుశ్రీనివాస్,దామెర రాములు,రమేష్, యాదయ్య, , చీకట్ల కుమారస్వామి, మార్జోడు శోభన్ బాబు, రాజు, ఎల్లయ్య,ముస్త్యాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పార్టీ బిఆర్ఎస్

## పార్టీ జెండా ఎగురవేసిన మాజీ శాసనసభ్యులు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 ( భారత శక్తి ): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నస్పూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్ పార్టీ జెండా పతాక ఆవిష్కరణ చేసిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేతకు గురి వేయబడిన తెలంగాణకు




విముక్తి ప్రసాదించిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్. అలుపెరగని పోరాటాలతో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్ర ఏర్పాటుకు గులాబీ పార్టీ బాటలు వేసింది. ఎత్తిన జెండా దించకుండా ప్రాణాలు తెగించి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన మూడు అక్షరాలు కేసీఆర్ సొంతం. సాధించిన స్వరాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్ లైన్కు అనుగుణంగా బంగారు తెలం గాణగా కేసీఆర్ రూపాంతరం చెందించారు. నాటి ఉద్యమ నేతగా, తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అలుపెరగని సేవలు అందించారు. తెలంగాణ అంటే కేసీఆర్... కేసీఆర్ అంటే తెలంగాణ అనే విధంగా మార్చారు. తన శ్వాస, ఆశ అంతా తెలంగాణ రాష్ట్రమే. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ సారథ్యంలో ఏర్పడిన పదేళ్ల ప్రభుత్వంలో అద్భుతమైన పనితీరు వెలుగు చూసింది. 2001లో పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ఏప్రిల్ 27 నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకుని 26వ వసంతంలోకి అడుగు పెడుతోంది. ద్విదశాబ్దిన్నర దాటిన ఉత్సాహంతో

గులాబీ ఉత్సవాలు జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎదీ+ఖా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గాంజా వినియోగంపై జిల్లాలో ఉక్కుపాదం

-గాంజా గస్తీ బ్యానర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

-గాంజాను పూర్తిగా తరిమికొడతాం....

జిల్లాలో మాదక ద్రవ్యాలకు చోటు లేకుండా చేస్తాం: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,

నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 27(భారత శక్తి) 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గాంజా వినియోగం, అక్రమ రవాణాపై జిల్లాలో కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో "గాంజా గస్తీ" బ్యానర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలో గాంజా వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా వ్యాప్తంగా గాంజా వినియోగం, రవాణా, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. యువతను గాంజా వంటి మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. "గాంజాను పూర్తిగా తరిమికొడతాం... జిల్లాలో మాదక ద్రవ్యాలకు చోటు లేకుండా చేస్తాం" అని జిల్లా ఎస్పీ డా.జి.జానకి




షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు.

ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, ఎక్కడైనా గాంజా విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దే

-ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తాం

-పేటలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

-బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు- జిల్లా పార్టీ అధ్యక్షులు - బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 27: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో అడుగు అడుగున అనిచివేతకు గురవుతున్న తెలంగాణను ఉమ్మడి పాలన నుంచి విముక్తి చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బి.ఆర్.ఎస్ ను స్థాపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు స్వప్నాన్ని సాకారం చేశారని మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బి.ఆర్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాకారం చేసింది బిఆర్ఎస్ అన్నారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే ప్రాణాలకు తెగించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. సాధించిన రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు పాలించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాడన్నారు. బిఆర్ఎస్ పాలనలో సాగు తాగునీటితో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విజయం సాధించామన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతిపక్ష హోదాలో కూడా బిఆర్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రధాన ప్రతిపక్షంగా బి ఆర్ ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మున్సిపల్ కౌన్సిలర్లు పడిదల సైదులు, తాహేర్ పాషా, ఈద ప్రవీణ్ , బత్తుల రమేష్, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, నాయకులు ఈదుల యాదగిరి, రేణు బాబు, మోత్కూరి సందీప్, ఎస్ కే రఫీ, మీనయ్య, జాను నాయక్, కోడి సైదులు, శ్రావణ్, మెహందీ కార్ సందీప్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



రేగొండ,,ఏప్రిల్ 27(భారత శక్తి) :భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రేగొండ మండలంలో ఊరూర పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవలు గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు నిర్వహించేల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతి ఆదేశం మేరకు గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి అనంతరం పార్టీ జెండా ఎగురావేశారు. కాగా రంగయ్య పల్లె గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు దగ్గు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ జమలాపురం మోహన్ రావు పాల్గొనగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో పార్టీ జెండాను నాయకులు దగ్గు వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రెండు పద్యాలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గ్రామీగా నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రెండున్నర ఏళ్లలో అభివృద్ధి ఎలా ఉందో ప్రజలకు తెలిసేలా కార్యకర్తలు నాయకులు ప్రచారం నిర్వహించాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పత్తి బుచ్చిరెడ్డి, సర్పంచ్ లు బూర్గుల రాంబాబు, అన్నారపు రాజు, యూత్ అధ్యక్షులు పేరాల ప్రశాంత్ రావు, టౌన్ యూత్ అధ్యక్షులు మాడగాని నరేష్, తడక శ్రీకాంత్, గౌష్ పాషా, బానోత్ వినోద్, దాట్ల రాజేందర్, నగేష్, బీసీ మండల అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, బింగి బిక్షపతి, పసుల అశోక్, లింగంపల్లి వేణు, కోమురురాజు కొమురయ్య, సూర విజేందర్, చిలువేరు బిక్షపతి, నితిన్ వంగ శ్రీనివాస్ పసుల చంటి, చిలువేరు హరి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేగొండలో గ్రామపంచాయతీ పాలకవర్గం చే చలివేంద్రాల ఏర్పాటు

రేగొండ,ఏప్రిల్27(భారత శక్తి): ప్రయాణికుల దాహార్తి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రెండు గ్రామ పంచాయతీ సర్పంచ్ వారణాసి మౌనిక పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన గ్రామ పాలకవర్గం సర్పంచ్ మౌనిక పంచాయతీ కార్యదర్శి దండే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు రెండు చోట్ల చలివేంద్రాలని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచి మౌనిక చలివేంద్రాలను ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం చిట్యాల , భూపాలపల్లి వైపు ప్రయాణికులు ఉండే చోట చలివేంద్రాలను రెండు చోట్ల ఏర్పాటు చేసి వేసవి కాలంలో మంచినీరు సౌకర్యం కల్పిస్తామని సర్పంచ్ మౌనిక, కార్యదర్శి రాజకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉప సర్పంచ్ల




ఫోరం అధ్యక్షులు ఎల్దొండి నరేష్, కరోబార్ ముస్క రమేష్, సిబ్బంది రత్న మొగిలి, చిరంజీవి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించాలి: జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి

కడప, ఏప్రిల్ 27(భారత శక్తి ) : వేసవిలో అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి జిల్లా అధికారులకు సూచించారు.

సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి తోపాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవి మండుటెండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పెంచాలన్నారు.

అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి పౌరుడు ఖచ్చితమైన వివరాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు జనగణనలో సక్రమంగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తోడ్పడేలా అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.

1) ప్రొద్దుటూరు మండలం గోపవరంకు చెందిన టి. గోపాలకృష్ణ ఎన్జీవో కాలనీకి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి తన స్థలంను ఆక్రమించి ఇల్లు నిర్మించారని తన స్థలంను తిరిగి తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

2) వియన్ పల్లి మండలం తలపనూరు గ్రామంకు చెందిన ఎన్.రామకృష్ణ అతని భూమికి సంబంధించిన పాస్ బుక్కులు ఇప్పించి పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు.

3) కడపకు చెందిన జె. నాగ మునెమ్మ ఇంటి పన్ను కట్టుటకు తన ఇంటిని ఆన్లైన్ చేయ వలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

4) కడప రవీంద్ర నగర్ కు చెందిన షేక్ ఇంతియాజ్ అహ్మద్ తన ఇంటర్ మార్క్ లిస్టును బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐ.టి. కాలేజీ నుండి ఇప్పించవలసిందిగా అర్జీ సమర్పించారు.


5) జమ్మలమడుగుకు చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి తన స్థలాన్ని ఆన్లైన్ నందు శివారెడ్డికి పేరుకు మార్చవలసిందిగా అర్జీ సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, శివరామిరెడ్డి, జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ ఔట్ లెట్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కడప, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 27:సోమవారం కడప నగర పరిధిలోని అలంఖాన్ పల్లె వద్ద ఇండియన్ ఆయిల్, దుర్గా హిందూస్తాన్ పెట్రోల్ డీజిల్ బంకులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ సరఫరా, నిల్వల విషయంలో ప్రజల్లో నెలకొన్న ఆందోళన పరిస్థితుల నేపథ్యంలో నిబంధనల మేరకే ఇంధనాన్ని వినియోగదారులకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ ఔట్ లెట్లలో స్టాకు, సేల్స్ వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని నిర్వహకులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పెట్రోలియం యాక్ట్, జీఎస్టీ యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# కడప నగరంలోని పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా



వై ఎస్ ఆర్ కడప జిల్లా, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 27: కడప నగరంలోని పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇంధన సరఫరా, నిల్వలు, విక్రయాలపై సంబంధిత నిర్వాహకులను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.

తనిఖీ చేసిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట కడప ఆర్ డి ఓ మురళీ వున్నారు.

భారత శక్తి

# రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయులు రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు: ఇన్చార్జ్ డిఆర్వో వెంకటపతి

కడప, ఏప్రిల్ 27(భారత శక్తి ): రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయుడని, ప్రజాహితానికే అంకితమైన ఆయన సుపరిపాలన నేటి తరానికి ఆదర్శనీయం అని డిఆర్వో వెంకటపతి కొనియాడారు.

సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జిల్లా సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మహానుభావులు రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాద్రి నాయుడు తన పాలనలో ప్రజల సంక్షేమం, ధర్మ పరిరక్షణకు విశేష ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలను కాపాడడంతో పాటు సమాజంలో నైతిక పాలనను అందించారన్నారు. పరిపాలనలో క్రమశిక్షణ, న్యాయబద్ధతకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్న నాయకుడని చెప్పారు.

రాజ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 1761, ఏప్రిల్ 27వ తేదీన జగ్గ భూపతి, అచ్చమాంబ దంపతులకు జన్మించారు ఆయన సా.శ. 1413 నుండి తీరాంధ్రదేశంలోని ఒక భాగాన్ని పాలించిన వాసిరెడ్డి వంశానికు చెందినవాడు వెంకటాద్రి నాయుడు. ఈ వంశం వారందరికి చాళుక్య నారాయణ అనే బిరుదును బట్టి వీరు చాళుక్య వంశానికి చెందినవారని



చరిత్రకారుల అభిప్రాయం. కృష్ణా మండలంలోని చింతపల్లి వీరి రాజధాని. కమ్మ కులానికి చెందిన వాసిరెడ్డి వంశం వారు తొలుత స్వతంత్రులైనను పిమ్మట గొల్లకొండ నవాబులకు తదుపరి బ్రిటిషు వారికి సామంతులుగా ఉన్నారు.

ఆంధ్రదేశ చరిత్రలో ప్రజాహిత పరిపాలనకు మారుపేరుగా నిలిచిన గొప్ప పాలకుడని కొనియాడారు. తన పాలనలో ప్రజల సంక్షేమం, శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, విశాలమైన ప్రాంతాన్ని సమర్థవంతంగా పరిపాలించిన దూరదృష్టి గల నాయకుడన్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం.. అమరావతి నగర నిర్మాణం, అభివృద్దే అన్నారు.

అమరావతి పట్టణ నిర్మాణం ఆయన పరిపాలనా ప్రతిభకు నిదర్శనమని, ఆధునిక నగర రూపకల్పనలో కూడా ఆయన ముందుచూపు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ ద్వారా ధార్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో ఆయన పాత్ర అపారమని అన్నారు. ముఖ్యంగా అమరేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని వివరించారు.

కృష్ణా జిల్లా ప్రాంతమందు 108 దేవాలయాలు కట్టించాడు. 1807-వీటిలో అమరావతి, చేబ్రోలు, పొన్నూరు, మంగళగిరి ముఖ్యమైనవి. అమరావతి లోని అమరేశ్వర దేవాలయం పునర్మించి దేవాలయానికి పెక్కు హంగులు చేసి తొమ్మిదిమంది అర్చకులను నియమించి ఒక్కొక్కరికి 12 ఎకరాలు భూమి ఇచ్చాడు. 09లో మంగళగిరి నరసింహ స్వామి దేవాలయానికి 11 అంతస్తుల గాలి గోపురాన్ని నిర్మించాడు. ఇది 15 మీటర్లు (49 అడుగులు) వెడల్పు, 46.7 మీటర్లు (153 అడుగులు) ఏత్తు కలిగి దేశంలో ఉన్న రాజ గోపురాలలో ద్వితీయ స్థానంలో ఉంది.1803 లో బాపట్ల లోని భావన్నారాయణ స్వామి చతుర్ముఖాలయం ఆలయానికి భూదానం చేసాడు. చేబ్రోలులో నిర్మించాడు. గుంటూరు రామచంద్ర అగ్రహారంలోని మల్లీశ్వరస్వామికి భూదానం చేసినట్లు 1193 ఫసలిలో ఉందన్నారు.

అలాగే, పిండారీ దండులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు రక్షణ కల్పించిన ధైర్యవంతుడని, పరిపాలనలో క్రమశిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేపట్టిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

వేంకటాద్రి నాయుడు తన శేషజీవితం అమరేశ్వరుని పాదాలకాడ గడిపారని.. ఆయన 1817, ఆగష్టు 17 న మరణించినట్లు చరిత్ర రికార్డులు చెబుతున్నాయన్నారు. ఇలాంటి మహనీయుల జీవితాలను నేటి తరాలకు పరిచయం చేయడం అవసరమని, వారి స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వెంకటాద్రి నాయుడు చేసిన సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ముఖ్యంగా చరిత్రలోని మహనీయుల జీవితం, వారి సేవలను తెలుసుకొని దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు.

కార్యక్రమంలో ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటపతి తోపాటు పలువురు అధికారులు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవిత విశేషాలను వివరిస్తూ ప్రసంగాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, శివరామిరెడ్డి, జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత తదితరులు హాజరయ్యారు.

# గుట్టలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా(భారతశక్తి ప్రతినిధి)ఏప్రిల్ 27: యాదగిరిగుట్ట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం ఆయన బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, ఆరె శ్రీధర్ గౌడ్, కల్వకొలను సతీష్ భట్, అంకం నరసింహ, బూడిద సురేందర్,



కొన్యాల నరసింహారెడ్డి, గ్యాదపాక క్రాంతి, దండ్ల భాను, కరుణాకర్, మోతే నరసింహ, సిహెచ్ చిరంజీవి, మిట్ట వెంకటేష్ గౌడ్, సర్దార్, పబ్బాల సాయి చందు, ఆకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ నాలుగో తరగతి సంఘం నాయకులు


సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 27:

సంగారెడ్డి జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ ప్రతీక్ జైన్ ని సోమవారం జిల్లా టీఎన్జీవోస్ క్లాస్ ఫోర్త్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా క్లాస్ ఫోర్త్ అధ్యక్షుడు జిల్లా మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి నాగరాజు, జిల్లా టౌన్ అధ్యక్షుడు వి. పండరి ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు కలెక్టర్‌ని అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు.సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, పారదర్శక పరిపాలన, సమర్థవంతమైన సేవల వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల వేగవంతానికి ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు.కలెక్టర్ ప్రతీక్ జైన్ టీఎన్జీవోస్, క్లాస్ ఫోర్త్ ప్రతినిధులతో సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యోగుల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ ఎండి అప్సర్ ప్రచార కార్యదర్శి ఎం బిక్షపతి ఆఫీస్ కార్యదర్శి ఎం బాలకృష్ణ కార్యవర్గ సభ్యులు జి రాములు సమీకృత కార్యదర్శి పి అశోక్ సహాయ అధ్యక్షులు సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 :

సంగారెడ్డి పట్టణంలో రూ.3 కోట్లతో వ్యయంతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజీవ్ పార్క్ లో పర్యటించి పనులను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. రాజీవ్ పార్క్ ఎంట్రెన్స్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్న చోట ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేప్ డిజైన్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న బ్లాక్ గ్రానైట్ స్థానం లో వేరే టైల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్ లో ఉన్న మ్యూజిక్ ఫౌంటెన్ పాడైన నేపథ్యం లో కొత్త అధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని రోజూ సాయంత్రం వేళలో రెండు పాటల తో ఫౌంటెన్ నడిచే విధంగా ఉండాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి సూచించారు. ఇప్పుడు మంజూరు అయిన 3 కోట్ల తో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మ్యూజిక్ ఫౌంటెన్ ల తో పాటు, 2డి ,3డి లేజర్ ఫౌంటెన్ లు, పార్క్ లో మిగిలిపోయిన అన్ని పనులకు సంబంధించి పూర్తి ప్రతిపాదనలను బుధవారం లో గా సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేక కృత్రిమ పాండ్ ను నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. పాండ్ లో పెడల్ బోట్లు, సందర్శకులు కూర్చునే విధంగా పాండ్ చుట్టూ బెంచి లు ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేకంగా స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యం లో మే 10 లోగా పార్క్ లో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని , పార్క్ ముందు భాగం లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫౌండేషన్ స్టోన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారుల కు జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ, నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 27:-

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను నేరుగా తెలుసుకున్నారు. తక్షణం పరిష్కరించగలిగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మిగిలిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్క

రించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలనిఅన్నారు.విద్యార్థుల భద్రత, రక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొంటూ, మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను ప్రతి వారం కనీసం రెండు సార్లు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వసతి సౌకర్యాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా రెవిన్యూ భూ సమస్యలు, హౌసింగ్, పంచాయతీ రాజ్, డి.డబ్ల్యూ.ఓ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఆర్డీఏ, ఎక్సైజ్, ఉపాధి కల్పన, ఇరిగేషన్, విద్య, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , అర్జీదారులు పాల్గొన్నారు.

# దేవస్థాన టెండర్ పొడిగింపుపై ధర్మవాణిలో ఫిర్యాదు

యాదాద్రి భువనగిరి జిల్లా(భారత శక్తి ప్రతినిధి)ఏప్రిల్ 27: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారి మొక్కు వస్త్రాల టెండరు కాల పరిమితి ముగిసినా కూడా అక్రమ మార్గంలో పొడిగించిన టెండరును రద్దు చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణ బిజెపి అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం హైదరాబాద్ లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో ధర్మవాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో టెండర్లలో అవకతవకలు నిత్యం అలవాటుగా మారిపోయాయని, ఒక సంవత్సరం కాలపరిమితితో ఉన్న టెండర్లు తమ అధికార పలుకుబడితో పెంచుకుంటూ పోతూ దేవస్థాన ఆదాయానికి గండి కొడుతూ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. మొక్కు వస్త్రాల టెండర్ ఏడాది పూర్తయినా కూడా టెండర్ వేయకుండా కాలయాపన చేస్తున్నారని, గత సంవత్సరం 8వ నెలలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సిఫార్సు మేరకు మొక్కు వస్త్రాల టెండర్ ను నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ధర నిర్ణయించకుండా ఇష్టారాజ్యంగా దేవస్థానం అప్పటి ఈవో వెంకటరావు ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇదే విషయంలో ఆనాడు ప్రముఖ దిన పత్రికలలో ప్రధాన శీర్షిక ప్రచురితం అయినా కూడా అధికారులు రెన్యువల్ చేయాలని చూస్తున్నారని




తెలిపారు. తక్షణమే అట్టి టెండర్ రద్దుచేసి కొత్త టెండర్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్తక సంఘంలోని షాపులను రద్దు చేసి కొత్త టెండర్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, ప్రవీణ్ , వినోద్, శ్యామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో బీఆర్‌ఎస్‌కు భారీ షాక్..


## కాంగ్రెస్‌లోకి కొట్టాల లలితమ్మ చేరిక సంచలనం మైనంపల్లి రోహిత్ వ్యూహాలతో కాంగ్రెస్ బలం పెరుగుతోంది.

మెదక్ జిల్లా, ఏప్రిల్ 27(భారత శక్తి న్యూస్):



మెదక్ రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితమ్మ విశ్వం కాంగ్రెస్ పార్టీలో చేరడం జిల్లాలో రాజకీయంగా సంచలనంగా మారింది. వరుసగా ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్‌కు ఇది భారీ షాక్‌గా భావిస్తున్నారు.సీనియర్ నాయకుడు విశ్వం కూడా కాంగ్రెస్ గూటికి చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం అవుసులపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, లలితమ్మ-- విశ్వం దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆకర్షితులై కౌన్సిలర్లు అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మరోవైపు మైనంపల్లి రోహిత్ తన రాజకీయ వ్యూహాలతో మెదక్‌లో కాంగ్రెస్ బలం క్రమంగా పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది.

మెదక్ పట్టణంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న పరిస్థితుల్లో కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మాజీ కౌన్సిలర్లు సమీయొద్దీన్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్, బొజ్జ పవన్, భూపతిరాజ్, చింతల నర్సింలు, రాజు, రమేష్, రాజేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అలా ఎమోషనల్ అవడానికి కూడా ధైర్యం కావాలి

**: సాయిపల్లవి**

'ఏక్ దిన్'తో (Ek Din) బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వనున్నారు నటి సాయి పల్లవి. ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్‌తో కలిసి ఆమె నటించిన ఈ సినిమాను సునీల్ పాండే తెరకెక్కించారు. ఇది మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈవెంట్‌లో సాయిపల్లవి (Sai Pallavi) మాట్లాడుతూ.. హిందీ ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారోనని ఆందోళనగా ఉన్నట్లు తెలిపారు. ''నేను ఎన్ని మంచి సినిమాల్లో నటించానో నాకు తెలియదు. కానీ, ఇండస్ట్రీలోని గొప్ప ప్రతిభావంతులతో కలిసి పని చేశానని మాత్రం చెప్పగలను. అలాంటి వారి మధ్య ఉండడం నాకు ఆనందంగా ఉంది. కెరీర్‌లో ఇక్కడివరకు వచ్చానంటే అది నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమా చూసి ఆమిర్‌ఖాన్ అందరి ముందు ఎమోషనల్ అయ్యారు. అలా భావోద్వేగానికి గురవ్వాలన్నా ధైర్యం కావాలి. నేను అలా అందరిలో ఎమోషనల్ కాలేను. సినిమా చూస్తున్నప్పుడు ఈ లైట్స్ కొంచెంసేపు ఆగిపోతే బాగుండు అని కోరుకున్నా. ఎందుకంటే నాకు కూడా కన్నీళ్లు వచ్చాయి. కంట్రోల్ చేసుకున్నా'' అని చెప్పారు. జునైద్ మంచి సహనటుడని సాయి పల్లవి అన్నారు. ఇది బాలీవుడ్‌లో తన తొలి చిత్రమని.. హిందీ మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తప్పులు పోతే క్షమించాలని కోరారు. సునీల్ పాండే దర్శకత్వం వహించిన 'ఏక్ దిన్'కు ఆమిర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరించారు. తెలుగులో 'ఒక రోజు' టైటిల్‌తో రానుంది. ఈ చిత్రం గురించి ఆమిర్ మాట్లాడుతూ.. ''దర్శకుడు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. విజయం సాధిస్తుందో, లేదో ఎవరికీ తెలియదు. కానీ, మనం కథకు ప్రాణం పోసి చూపించగలిగామా లేదా అన్నదే నాకు ముఖ్యమైన విషయం. నా దృష్టిలో విజయానికి అదే మొదటి కొలమానం. వాస్తవానికి సినిమా విజయాన్ని అర్థం చేసుకోవడానికి వసూళ్లు ముఖ్యమే కానీ, నచ్చని సినిమా బాగా ఆడితే ఆ విజయంతో నేను సంతోషంగా ఉండలేను'' అని అన్నారు.



## యాత్ర సినిమాల్లోకి వస్తాడా?:
# కొడుకు ఎంట్రీపై ధనుష్ ఏమన్నారంటే



హీరోల తనయులు ఎప్పుడెప్పుడు సినిమాల్లోకి వస్తారో అని అభిమానులు ఆసక్తి చూపిస్తుంటారు. స్టార్ కిడ్స్ టీనేజీలోకి రాగానే ఆ ఉత్సాహం మరింత ఎక్కువ అవుతుంది. కోలీవుడ్ ప్రముఖ నటుడు ధనుష్ (Dhanush) పెద్ద కొడుకు యాత్ర విషయంలోనూ ఇంతే. దర్శకుడిగానూ సత్తా చాటిన ధనుష్.. తానే కొడుకుని హీరోగా లాంచ్ చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఓ ఈవెంట్‌లో యాత్ర సినిమాల్లోకి ఎప్పుడొస్తాడన్న ప్రశ్నపై ధనుష్ స్పందించారు. ''కుటుంబ పరిస్థితుల కారణంగా 16 ఏళ్లకే నేను చిత్ర పరిశ్రమలోకి వచ్చా. యాత్రకు ఇప్పుడు 19 ఏళ్లు. అయినా నాకు చిన్నోడిలానే కనిపిస్తాడు. భవిష్యత్తులో తను ఏమవుతాడో నాకింకా తెలియదు. సినిమాల్లోకి వస్తాడా, లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేను'' అని అన్నారు. 'కర'తో ప్రేక్షకులను పలకరించేందుకే సిద్ధమయ్యారు ధనుష్. ఆయన హీరోగా విఘ్నేశ్ రాజా తెరకెక్కించిన పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇది. ఈ నెల 30న తెలుగులోనూ విడుదల కానుంది.

## ఈ సినిమాలో హీరో నేను కాదు..
# ఆయనే: సూర్య




సూర్య హీరోగా ఆర్జే బాలాజీ తెరకెక్కించిన సినిమా 'కరుప్పు' . తెలుగులో 'వీరభద్రుడు'. త్రిష హీరోయిన్. మే 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి మదురైలో ఈ మూవీ ఆడియో విడుదల వేడుక ఘనంగా జరిగింది. తన ప్రసంగంతో సూర్య అభిమానులను ఆకట్టుకున్నారు. అభిమానులు తనను గత 28 ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్నారని, వారి ప్రేమ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానంటూ థాంక్స్ చెప్పారు. మదురై తనకెంతో ప్రత్యేకమని, ఇక్కడ లభించే ఆహారం ఇష్టమన్నారు. 'కరుప్పు' గురించి మాట్లాడుతూ.. ''ఈ సినిమాలో హీరో నేను కాదు. కరుప్పస్వామి హీరో. మనపై మనకు నమ్మకం ఉంటే.. అద్భుతాలు తప్పక జరుగుతాయి. ఆర్జే బాలాజీ క్రియేటివ్ డైరెక్టర్. ఈ చిత్రం విషయంలో టెక్నికల్ టీమ్ కీలకం. స్టంట్స్, సంగీతం సినిమాలో హైలైట్. 'కరుప్పు' ఫస్టాఫ్ ఎమోషనల్‌గా, సెకండాఫ్ ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుంది. మా పని నిజాయతీగా పూర్తి చేశాం. ఫలితం మీ చేతుల్లోనే ఉంది. మే 14న థియేటర్లలో కలుద్దాం'' అని పేర్కొన్నారు. దర్శకుడు ఆర్జే బాలాజీ 'కరుప్పు' ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ''సూర్య సర్‌ని ఫ్యాన్స్ ఎలా చూడాలనుకుంటున్నారో అలా చూపించే ప్రయత్నం చేశా. 45 నిమిషాల పాటు కథ విని నటించేందుకు వెంటనే అంగీకరించారు. సాధారణంగా స్టార్ నటుల చిత్రాల్లో.. హీరోలకు ఎక్కువ స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుంది. కానీ, 'కరుప్పు'లో హీరో లేని సన్నివేశాలు చాలానే ఉన్నాయి. ఈ విషయంలోనూ సూర్య నో చెప్పలేదు'' అంటూ కొనియాడారు.




# రాజ్ చాలా గ్రేట్ భర్తపై సమంత ప్రశంసలు


దర్శకుడు, నిర్మాత రాజ్ నిడిమోరును ప్రముఖ సినీ నటి సమంత వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరికీ ఇది రెండో వివాహం కావడం గమనార్హం. మరోవైపు, వీరి జీవిత ప్రయాణం సంతోషంగా, అన్యోన్యంగా ముందుకు సాగుతోంది. వ్యక్తిగతంగానే కాకుండా వృత్తిపరంగానూ సమంత-రాజ్ నిడిమోరుల బంధం మరింత బలపడుతోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి విజయవంతమైన ప్రాజెక్టుల తర్వాత, ఇప్పుడు ఈ జంట 'మా ఇంటి బంగారం' సినిమా కోసం జట్టు కట్టారు. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' ద్వారా రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వెన్నెల కిషోర్ అడిగిన 'మీ ఫ్యామిలీ మ్యాన్' ఎలా ఉంటారు? అనే ప్రశ్నకు సమాధానంగా.. ''రాజ్ చాలా గ్రేట్, ఆయనో అద్భుతమైన క్రియేటర్'' అంటూ సమంత తన భర్తపై ప్రశంసలు కురిపించడం వారి మధ్య ఉన్న గౌరవాన్ని చాటిచెబుతోంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో అత్యంత నిరాడంబరంగా జరిగిన వీరి వివాహం అప్పట్లో పెద్ద సంచలనం. ఇప్పుడు పెళ్ళైన తర్వాత వస్తున్న వీరి కాంబినేషన్లో వస్తున్న తొలి చిత్రం కావడంతో ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒక సాధారణ గృహిణి పవర్‌ఫుల్ మహిళగా ఎలా మారిందనే కాన్సెప్ట్‌తో 'ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్'గా వస్తున్న ఈ సినిమా మే 15న విడుదల కానుంది.

## బాలీవుడ్ నటి ఇంట క్రెడిట్‌కార్డ్ స్కామ్..
# రూ.87వేలు మాయం



బాలీవుడ్ నటి, కపిల్ శర్మ షో ఫేమ్ అర్చన పూరన్ సింగ్ చిన్న కుమారుడు ఆయుష్మాన్ సేథీ ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ మోసానికి గురయ్యారు. ఈ స్కామ్‌లో అతడు ఏకంగా రూ.87,000 కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అతని అన్నయ్య ఆర్యమాన్ తన యూట్యూబ్ వ్లాగ్‌లో తాజాగా వెల్లడించారు. తన ఖాతా నుంచి పెద్ద మొత్తంలో డబ్బు డెబిట్ అయినట్లు నోటిఫికేషన్ రావడంతో ఆయుష్మాన్ ఒక్కసారిగా షాక్‌కు గురైనట్లు చెప్పారు. 'మేం బయటకు వెళ్లిన సమయంలో తన ఖాతా నుంచి 87,000 డెబిట్ అయినట్లు ఆయుష్మాన్‌కు మెసేజ్ వచ్చింది. ఆ డబ్బు అతనికి తిరిగి రాలేదు. ఆయుష్మాన్ క్రెడిట్ కార్డ్ వివరాలను ఉపయోగించి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఈ లావాదేవీలు చేశారు. వెంటనే కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించి, ఆ పేమెంట్లను నిలిపివేయాలని కోరాం' అని ఆర్యమాన్ తన వ్లాగ్‌లో తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో, ముఖ్యంగా గేమింగ్, ఇతర సబ్‌స్క్రిప్షన్ల విషయాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.

# అషు రెడ్డి కేసులో సంచలన విషయాలు.. ఆత్మహత్య బెదిరింపులు



టాలీవుడ్ నటి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అషు రెడ్డి చుట్టూ అల్లుకున్న 'హనీ ట్రాప్' ఆరోపణల ఉదంతం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. అషు గురించి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ధర్మేంద్ర పలు సంచలన విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా తాను ఇచ్చిన డబ్బును అడిగినప్పుడల్లా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించేందని ఆయన కీలక విషయానని తెలియజేశారు. పెళ్లి చేసుకుంటాననే సాకుతో అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు తనను నిలువునా ముంచారని ధర్మేంద్ర ఆరోపించారు. 2018 నుంచి 2025 వరకు సాగిన ఈ వ్యవహారంలో ఆస్తులు, నగదు రూపంలో సుమారు రూ. 9.35 కోట్లు కాజేసినట్లు పోలీసుల ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ప్రారంభంలో తన ఎడ్యుకేషన్ లోన్, వీసా సమస్యలు, సినీ కెరీర్ ఖర్చుల పేరుతో అషు రెడ్డి తన నుంచి భారీగా డబ్బు తీసుకున్నట్లు ధర్మేంద్ర తెలిపారు. ధర్మేంద్ర ఇచ్చిన డబ్బుతో అషు రెడ్డి మణికొండలో ఒక ఫ్లాట్ (రూ. 1.80 కోట్ల అడ్వాన్స్), సుమారు 5 కిలోల బంగారం, ఖరీదైన కార్లు కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తిరిగి అడిగినప్పుడల్లా తాను ఆత్మహత్య చేసుకుంటానని అషు రెడ్డి బెదిరించేదని, గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేసిందని బాధితుడు వెల్లడించారు.






# తెలంగాణ భవిష్యత్తుకు బీ ఆర్ ఎస్ పార్టీయే భరోసా

* **ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
* **ఊరురా ఎగిరిన గులాబీ జెండా**

సిద్దిపేట , ఏప్రిల్ 27 (భరత శక్తి ) : భవిష్యత్‌లో తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే భరోసాగా నిలుస్తుందని, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి, తిమ్మాపూర్, పెద్దగుండవెల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు ముక్కపల్లి మహేందర్, నాయకులు మల్లుగారి ప్రేమ్ కుమార్, పాపగారి శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ కాలంలోనే రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల రంగాల్లో విశేష పురోగతి సాధించారని తెలిపారు.ప్రత్యేకంగా గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వినియోగంలోకి తెచ్చి, ఎండబడ్డ భూములకు నీరు అందించారని చెప్పారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కండ్ల కొయ్య పర్శరాములు, లింగం, దుంపల సత్తిరెడ్డి, బోడపట్ల ఐలయ్య, మండల బాలయ్య, కనకయ్య, పరమేష్, ముక్కపల్లి కనకయ్య,విజయ్,కంచర్ల రమేష్,చిన్ని సంజీవ్ రెడ్డి, రాకేష్, పంజ సత్యం, గుర్రాల శ్రీనివాస్, వేముల రాజేశం,వన్నెల రాజు గౌడ్,నీరేటి ప్రశాంత్, పోసనగారి శివ కుమార్, సైదుగారి ఎల్లం, తీపి రెడ్డి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- **తునికి ఖల్సా గ్రామ సర్పంచ్ కొండగల్ల గణేష్**



సిద్దిపేట, ఏప్రిల్ 27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖాల్సా గ్రామంలో ఐకేపి ( IKP) సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తునికి ఖల్సా గ్రామ సర్పంచ్ కొండగల్ల గణేష్, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చేముందు రైతులు తూకంకోసం నిర్దేశించిన తేమ శాతం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి అన్ని వసతులు కల్పించారని తెలిపారు. ధాన్యం సేకరణ పూర్తయినా వెంటనే రైతుల ఖాతాల్లో కి నగదును జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగామొల్ల విజయ మోహన్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ కొండల్ రెడ్డీ, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూర్ పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం

* **కన్నుల పండుగగా కల్యాణం**
* **వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
* **బీరప్ప స్వామి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి**
* **కురుమ సంఘం నాయకులు**





సిద్దిపేట, ఏప్రిల్ 27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం కేంద్రంలో కురుమ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్పకామరతి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కుకునూర్ పల్లి కురుమ సంఘం అధ్యక్షులు మల్లయ్య కురుమ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఐలం శివ కురుమ, కురుమ సంఘం నేతృత్వంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుకునూర్ పల్లి గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణం, కన్నుల పండుగగా నిర్వహించమని, ఈ కల్యాణాన్ని తిలకించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని, ఆ బీరప్ప దయవలన విష్యమంత బాగుండాలని కోరుకున్నమని అన్నారు. సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు సమృద్ధిగా ఉండే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అలాగే ఈ పండుగను తిలకించడానికి వచ్చిన భక్తులకు, అలాగే గ్రామ ప్రజలపై మా కుల దేవుడు శ్రీ బీరప్ప ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ భవిష్యత్తుకు బీ ఆర్ ఎస్ పార్టీయే భరోసా

* **ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
* **రురా ఎగిరిన గులాబీ జెండా**

సిద్దిపేట , ఏప్రిల్ 27 (భరత శక్తి) : భవిష్యత్‌లో తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే భరోసాగా నిలుస్తుందని, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి, తిమ్మాపూర్, పెద్దగుండవెల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు ముక్కపల్లి మహేందర్, నాయకులు మల్లుగారి ప్రేమ్ కుమార్, పాపగారి శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ కాలంలోనే రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల రంగాల్లో విశేష పురోగతి సాధించారని తెలిపారు.ప్రత్యేకంగా గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వినియోగంలోకి తెచ్చి, ఎండబడ్డ భూములకు నీరు అందించారని చెప్పారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కండ్ల కొయ్య పర్శరాములు, లింగం, దుంపల సత్తిరెడ్డి, బోడపట్ల ఐలయ్య, మండల బాలయ్య, కనకయ్య, పరమేష్, ముక్కపల్లి కనకయ్య,విజయ్,కంచర్ల రమేష్,చిన్ని సంజీవ్ రెడ్డి, రాకేష్, పంజ సత్యం, గుర్రాల శ్రీనివాస్, వేముల రాజేశం,వన్నెల రాజు గౌడ్,నీరేటి ప్రశాంత్, పోసనగారి శివ కుమార్, సైదుగారి ఎల్లం, తీపి రెడ్డి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.







# ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

* **దుబ్బాక బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరించిన మున్సిపల్ అధ్యక్షులు ఇల్లందుల శ్రీనివాస్**

దుబ్బాక, ఏప్రిల్ 27 (భారత శక్తి) : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దుబ్బాక పట్టణంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ నేడు అజేయ శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుంచి ఇప్పటి వరకు తన్నీరు హరీష్ రావు మార్గదర్శకత్వంలో ఒకే పార్టీలో నిబద్ధతతో కొనసాగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. హరీష్ రావు నేర్పిన క్రమశిక్షణ, ప్రజల పట్ల అంకితభావమే తన ఎదుగుదలకు కారణమని తెలిపారు.అలాగే తెలంగాణ జాతి పితగా పేరుగాంచిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి వల్లే రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని కొనియాడారు. సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని, రైతు బంధు, దళిత బంధు వంటి సంక్షేమ పథకాలతో దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. ఎన్ని రాజకీయ కుట్రలు జరిగినా కేసీఆర్ సాధించిన అభివృద్ధిని, హరీష్ రావు ప్రజల్లో సంపాదించిన స్థానాన్ని ఎవరూ చెరిపివేయలేరని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభాకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి గడపకూ పార్టీని తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండవెల్లి ఎల్లారెడ్డి, దుబ్బాక మున్సిపాలిటీ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్మన్ ఆశ సులోచన స్వామి, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు రాజు, బండి శ్రీలేఖ రాజు, చాంద్ మియా, యాదగౌడ్, నరేష్, ఇస్తారిగల్ల చరణ్ తేజ, స్వామి, మధు, దేవరాజు, ఖలీల్, ఆసిఫ్, అఖిల్, మల్లారెడ్డి, రఘు, ఫరూక్ తదితరులు, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు దొమ్మాట భూపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రపురం ఏప్రిల్ 27 (భారత శక్తి) : ఈరోజు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం పట్టణంలోని బాలవిహార్ పార్క్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కుమార్ గౌడ్, మహేందర్ రెడ్డి, తోల్కట్ట శ్రీను, క్రాంతి, లక్ష్మీ నారాయణ, కృష్ణకాంత్, నరసింహ, వెంకటేష్, పెద్ద రాజు, పరమేష్ యాదవ్ తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ధర్మాజీపేటలో మిన్నంటిన బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు






సిద్దిపేట , ఏప్రిల్ 27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, 7వ వార్డు కౌన్సిలర్ గోవింద్ గారి శోభ రాణి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ జెండాను 9వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దికుంట రవీందర్ గౌడ్, 7వ వార్డు అధ్యక్షుడు దివిటీ బాల్ నర్సయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో ప్రాంగణాన్ని కదిలించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలతో దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఎన్ని రాజకీయ కుట్రలు జరిగినా కేసీఆర్ సాధించిన అభివృద్ధిని ఎవరూ చెరిపివేయలేరని, అలాగే తన్నీరు హరీష్ రావు ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానాన్ని ఎవరూ తగ్గించలేరని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభాకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి గడపకు బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి, మాజీ ఎంపీటీసీ కిష్ట రెడ్డి, 9వ, 8వ, 7వ వార్డుల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచే వివరాల నమోదు: సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన

* **బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో సమీక్షా సమావేశం..**
* **యాప్‌ను ఆవిష్కరించిన మాజీ మేయర్లు..**




బడంగ్‌పేట్, ఏప్రిల్ 27 (భారత శక్తి) : ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ప్రక్రియపై బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బాలాపూర్, మీర్‌పేట్ ప్రాంతాల్లో అవగాహన మరియు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి సెల్ఫ్ ఎన్యుమరేషన్ యాప్‌ను ప్రదర్శించారు.

**డేటా సేకరణలో పారదర్శకత**

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ స్మార్ట్‌ఫోన్ల ద్వారా వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ విధానం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, సమాచారం అత్యంత ఖచ్చితత్వంతో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో అవగాహన:**

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఏఎంసీ, టీఐ మరియు వార్డు అధికారులు పాల్గొని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ప్రజలకు వివరించారు. మాజీ మేయర్లు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మూడవత్ దుర్గ దీప్ లాల్ చౌహాన్ ఈ ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.

* సమయ పొదుపు: ఎవరి సహాయం లేకుండానే సొంతంగా వివరాల నమోదు.
* ఖచ్చితత్వం: డేటా తప్పులు లేకుండా నేరుగా సర్వర్‌కు చేరుతుంది.
* సహకారం:వార్డు అధికారులు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వారికి అవగాహన కల్పిస్తారు.

# రామచంద్రాపురం లో థీమ్ పార్క్



రామచంద్రాపురం ఏప్రిల్ 27 (భారత శక్తి) : గతంలో తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సుమారు 3.50 కోట్లతో నిర్మించిన కాకతీయ నగర్ థీమ్ పార్క్ ను ఈరోజు సిఎంసి కమీషనర్ శ్రీజన చేతులమీదుగా సిఎంసి హ్యాండోవర్ చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న కాకతీయ నగర్ థీమ్ పార్క్ ను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మొన్న రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్ మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలసి సీఎంసీ కార్యాలయంలో సీఎంసీ కమీషనర్ ని కలిసి,పార్క్ ను సీఎంసి హ్యాండోవర్ చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని కోరగా, ఈరోజు సీఎంసీ కమీషనర్ కాకతీయ నగర్ పార్క్ ను సీఎంసీ కి హ్యాండోవర్ చేసుకుని అధికారులతో కలిసి పార్క్ ను సందర్శించి,కాకతీయ నగర్ కాలనీ వాసులతో మాట్లాడారు.పార్క్ లో వాచ్మెన్,ఇతర ఇతర మీటర్ పనులు,లైటింగ్ పనులు అన్ని ఇక నుంచి సీఎంసీ చూసుకుంటుంది అని,ప్రజలు పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని సీఎంసీ కమీషనర్,తాజా మాజీ కార్పొరేటర్ కోరారు. అలాగే కాలనీ లో ఉన్న సమస్యల గురించి కాలనీ వాసులు,మహిళాలను అడిగి తెలుసుకున్న కమీషనర్.త్వరలోనే సొసైటీ కార్యాలయం పైన మహిళా సమాఖ్య భవనం కావాలి అని కోరగా త్వరలోనే మంజూరు చేసి నేను కూడా వచ్చి మహిళా సంఖ్య భవనం కట్టిన తర్వాత మీతో పాటు ఉండి సమావేశంలో పాల్గొంటా అని హామీ ఇచ్చిన కమీషనర్. ఇతర ఇతర పనులు కావాలని కాలనీ వాసులు కోరగా,అన్ని సమస్యలు నోట్ రూపొందించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.అలాగే కాలనీ వాసులకు కాకతీయ నగర్ థీమ్ పార్క్ అందుబాటులో ఈరోజు నుంచి పునఃప్రారంభం చేసిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కార్పొరేటర్,కాలనీ వాసులు.



# మే 10 న పటాన్‌చెరు లో 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..

* **ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

పటాన్‌చెరు, ఏప్రిల్ 27 (భారత శక్తి) : మే 10వ తేదీన పటాన్‌చెరు పీవీ నరసింహారావు ఆడిటోరియం కేంద్రంగా ఏర్పాటు చేసిన 10వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు లోని తన నివాసంలో కరాటే పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడ పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు మార్షల్ ఆర్ట్స్ నిర్వాహకులు రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.




# కుకునూర్ పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి కల్యాణం

* **ముఖ్య అతిథి పోసాన్ పల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు.**
* **కన్నుల పండుగగా కల్యాణం**
* **వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
* **బీరప్ప స్వామి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి**



సిద్దిపేట, ఏప్రిల్ 27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం కేంద్రంలో కురుమ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్పకామరతి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు, ఈ కార్యక్రమం కుకునూర్ పల్లి కురుమ సంఘం అధ్యక్షుడు మల్లయ్య కురుమ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఐలం శివ కురుమ, మరియు కురుమ సంఘం నేతృత్వంలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహింస్తున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కుకునూర్ పల్లి గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, పోసాన్ పల్లి కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు,ఈరి రమేశ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్ల రాయుడు మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణం, కన్నుల పండుగగా జరిగిందని ఈ కల్యాణాన్ని తిలకించడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని, ఆ బీరప్ప దయవలన విష్వమంత బాగుండాలని కోరుకున్నమని అన్నారు. ఈ పండుగను తిలకించడానికి వచ్చిన భక్తులకు, అలాగే గ్రామ ప్రజలపై మా కుల దేవుడు శ్రీ బీరప్ప ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ లో చెత్త సేకరణ ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు

* **కాంగ్రెస్ కౌన్సిలర్స్**

గజ్వేల్, ఏప్రిల్ 27 (భారత శక్తి) : చెత్త సేకరణపై రాజకీయాలు చేయొద్దని, ప్రవేట్ వాహనాలను ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేపడితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి అన్నారు, గజ్వేల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్స్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణపై రాజకీయాలు చేయొద్దని, ప్రైవేటు వాహనాలలో చెత్త సేకరణ వద్దు మున్సిపల్ ద్వారానే చెత్త సేకరణ ముద్దు అనే నినాదంతో మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణను చెత్త రాజకీయాలకి పాల్పడవద్దని, మున్సిపల్ ఏర్పడిన తర్వాత గడిచిన మూడు నెలల కాలంలోనే చెత్త సేకరణ చెత్త బండ్లను ప్రైవేటీకరణ చేయడం పద్ధతి సరైనది కాదని, మున్సిపల్ ప్రజల నుండి నల్ల బిల్లుల ద్వారా ఇంటి పన్నుల మున్సిపల్ కమిషనర్ కు డబ్బులను చెల్లించడం జరుగుతుంది అని, ప్రవేట్ వాహనాలను ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేపడితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రవేట్ చెత్త సేకరణ బండ్లను మున్సిపల్ లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్స్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నక్క సంతోషి రాములు గౌడ్, రమేష్ ఉపేందర్ రెడ్డి నరసింహారెడ్డి నాయకులు షరీఫ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# అనాథ విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**: అడిషనల్ కలెక్టర్ డా.కిరణ్మయి**



ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (భారత శక్తి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.కిరణ్మయి కొప్పిశెట్టి ఐఎఎస్ ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహాన్ని సందర్శించి గృహం కల్పిస్తూ ఉన్న ఆధునిక లైబ్రరీ, ఎక్కువగా వెంటిలేషన్ కలిగిన లివింగ్ హాల్స్, భోజనశాల, విశాలమైన ఆడిటోరియం, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ అన్ని సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డా.కిరణ్మయి మాట్లాడుతూ, అడిషనల్ కలెక్టర్ గా భాద్యతలు తీసుకున్న వెంటనే ఈ గృహాన్ని సందర్శించానని, ఈ అనాథ విద్యార్థి గృహ పాలకవర్గం విద్యార్థులకు చాలా అద్భుతమైన సౌకర్యాలు కల్పించి వారి చదువులకు, అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ విద్యార్థులకు అన్ని రకాల మెడికల్ ఫెసిలిటీస్, ఉన్నత చదువులు కొనసాగిస్తున్న వారికి కార్పొరేట్ విద్యా సంస్థలలో ప్రవేశానికి అనాథ సర్టిఫికెట్స్,ప్రతి విద్యార్థికి బ్యాంక్ అకౌంటు మొదలగునవి ఏర్పాట్లు చేస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు విద్యార్థులందరికీ హెల్త్ చెక్ అప్ లు,రక్త పరీక్షలు ఏర్పాట్లు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వెల్ఫేర్ అధికారి శ్రీలత, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, గృహ అధ్యక్షులు మార్గం రాజేష్, డా.సుష్మిత రెడ్డి, డా.సాయికిరణ్, డా.ఉజ్మా, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హబ్షీపూర్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దుబ్బాక,ఏప్రిల్ 27 (భారత శక్తి ) : దుబ్బాక మండల పరిధిలోని హబ్షీపూర్ గ్రామంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 26వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, సంబరాలు జరుపుకున్నారు. హబ్షీపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలెంల రామచంద్రారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ, నేడు 26 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమని, కార్యకర్తల శ్రమతోనే పార్టీ ఈ స్థాయికి చేరిందని పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, వార్డ్ ఇన్చార్జ్లు,మాజీ మరియు తాజా ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువకులు మరియు గ్రామ ప్రజలు ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపిపి ఆస్క రవి, సోషల్ మీడియా అధ్యక్షుడు సాగర మహారాజ్,వార్డు సభ్యులు నరేష్,ఎల్లారెడ్డిలు పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు శంకర్, తిరుపతి,రవి వై,రాజు,ఎండి సజ్జు, భార్గవ్,రాజు,ఎల్లారెడ్డి, రాజిరెడ్డి, రామ్ రెడ్డి,ఎండి గౌస్, డాక్టర్ ఆశం,రాజు, పరశురాములు, ఉషయ్య, అశోక్, భాను, శంకర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# మెదక్ ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు

సిద్దిపేట, ఏప్రిల్ 27 (భారత శక్తి) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ రుద్రారం యాదగిరి, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దిన రుద్రారం కర్ణాకర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీ సానుకూలంగా స్పందించి తొందర్లోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నేబోయిన చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేటలో అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

* **కాలనీల్లో సమస్యల వెల్లువ**
* **పరిష్కారానికి డిప్యూటీ కమిషనర్ ఆదేశం**



బడంగ్‌పేట్, ఏప్రిల్ 27 (భారత శక్తి) : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న పౌర సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య ఆధ్వర్యంలో శానిటేషన్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్ విభాగాల అధికారులు వినాయక హిల్, సీవైఆర్ కాలనీ, అల్మాస్‌గూడ, సమత కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

**ప్రజల ముంగిటకే యంత్రాంగం**

రోడ్ నెం6 సహా బడంగ్‌పేట్ పరిసర ప్రాంతాల్లో వీధి వీధిన తిరుగుతూ స్థానికులతో డిప్యూటీ కమిషనర్ నేరుగా మాట్లాడారు. డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య లోపాలు, వీధి దీపాల నిర్వహణపై కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అల్మాస్‌గూడ ప్రాంతంలో పేరుకుపోయిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.


**తక్షణ పరిష్కారానికి ఆదేశం**

ప్రజల వినతులపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

* పారిశుధ్యం: ప్రతిరోజూ చెత్త సేకరణ పక్కాగా జరగాలని హెల్త్ విభాగం అధికారులకు సూచించారు.
* ఇంజినీరింగ్:* పాడైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.
* టౌన్ ప్లానింగ్:* అక్రమ కట్టడాల విషయంలో నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.
* "ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకునేందుకే ఈ తనిఖీలు చేపట్టాం. ఏ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం."

**వి. సమ్మయ్య, డిప్యూటీ కమిషనర్.**

అధికారులు నేరుగా కాలనీల్లోకి వచ్చి సమస్యలను వినడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జెండా..

* **ఎన్నో అవమానాలు భరించి,కుట్రలను చేధించి,**
* **తెలంగాణ ప్రజలందరినీ ఒక్కతాటీ మీదకి తెచ్చి**
* **స్వరాష్ట్రన్ని సాధించిన జెండా..మన గులాబీ జెండా**

అమీన్‌పూర్ ఏప్రిల్ 27 (భారత శక్తి ) : భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ ఆలయం ఎదురుగా చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జెండాని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్,బిజిలి రాజు, బోయిని బాలమని బాలరాజు, నవనీత జగదీశ్వర్ ,మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌటకురి బాలరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్ల మాధవ్ రెడ్డి సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, కాటా రాజు గౌడ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి,తలారి యాదగిరి,నల్ల మాధవ్ రెడ్డి, కొండకళ్ళ శ్రీనివాస్,చంద్ర శేఖర్,లింగం గౌడ్,చౌటకురి నరసింహ రెడ్డి ,నల్ల గోవర్ధన్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, జ్ఞానేశ్వర్,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తాం : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఇరాన్, అమెరికాఇజ్రాయెల్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. పశ్చిమాసియాలో తమకు సాధ్యమైనంత వరకు శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తామని అన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియా ప్రాంతంలో త్వరగా శాంతి నెలకొనేలా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చీతో పుతిన్ చెప్పినట్లు రష్యా ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరాఘ్చీ రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఇరాన్ మధ్య సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు. ఇవి మరింతగా బలోపేతమవుతున్నట్లు పేర్కొన్నారు.

* **చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణం**

పుతిన్‌తో వేదిక పంచుకోవడానికి ముందు అరాఘ్చీ మాట్లాడారు. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, యుద్ధం ముగింపునకు చర్చలు విఫలమవ్వడానికి అమెరికాయే కారణమని ఆరోపించారు. కాగా, ఇస్లామాబాద్ వేదికగా అమెరికాతో నేరుగా చర్చలు జరపడానికి ఇష్టపడని ఇరాన్, ప్రతినిధుల బృందం, తమ డిమాండ్లను పాకిస్థాన్ అధికారులకు అందజేసి అక్కడి నుంచి వెనక్కి తిరిగింది.

## బీఆర్ఎస్ ఓ 'చచ్చిన శవం'.. కవిత పార్టీ అవసరమే లేదు

కొత్త ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని ఆయన అన్నారు. "చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా ప్రయోజనం ఉండదు.. బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉంది" అంటూ విరుచుకుపడ్డారు. పదేళ్ల అహంకార పూరిత పాలన వల్లే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని,దాని మనుగడే ప్రశ్నార్థకమైందని వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త పార్టీపై పరోక్షంగా సెటైర్లు వేస్తూ.. రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరమే లేదని, అసలు ఉన్న పార్టీయే (బీఆర్ఎస్) ఉంటుందో, ఊడుతుందో తెలియని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయని, అన్నింటిని అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదని అన్నారు.

## ట్రంప్ వ్యాఖ్యలు..
## గట్టి హెచ్చరిక జారీ చేసిన ఇరాన్

శత్రువులు తమ ఒక్క చమురు బావిపై దాడి చేస్తే తాము నాలుగు చమురు బావులపై దాడులు చేస్తామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. మూడు రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ చమురు పైప్‌లైన్లను పేల్చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ సాహెబ్ ఇస్ఫహానీ స్పందించారు. చమురు క్షేత్రాలు సహా తమ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులకు పాల్పడితే అమెరికాకు మద్దతిచ్చే దేశాల్లో దానికి నాలుగు రెట్లు ఎక్కువ విధ్వంసానికి పాల్పడుతామని ఆయన హెచ్చరించారు. తమ లెక్కలు అందరిలా కాకుండా భిన్నంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. శత్రువులు ఒక్క చమురు బావిపై దాడి చేస్తే తాము నాలుగింటిపై దాడి చేస్తామని అన్నారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఆస్తులను ధ్వంసం చేస్తామని పేర్కొన్నారు. ట్రంప్ నిన్న ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే టెహ్రాన్‌లోని చమురు పైపులైన్‌లను పేల్చేస్తామని హెచ్చరించారు. ప్రధాన ఆర్థిక వనరు అయిన చమురును నాశనం చేస్తే ఆ దేశం తప్పకుండా తమ మాట వింటుందని అన్నారు.

## మంత్రి ఉత్తమ్ పేరుతో భారీ స్కామ్.. ఇన్‌ఫ్రా సంస్థకు రూ.1.70 కోట్ల టోకరా!

ప్రముఖులతో పరిచయాలు ఉన్నాయని చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్న ఘటనలు నానాటికీ ఎక్కువ అవుతున్నాయి. తాజాగా అలాంటి ఘటనే మరొకటి చోటుచేసుకుంది. ప్రభుత్వంలోని పెద్దలతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మించి, ఓ ప్రముఖ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ నుంచి భారీగా వసూలు చేసిన పురిమెట్ల బంగారు యాదవ్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, జూబ్లీహిల్స్‌కు చెందిన గ్రీన్ మెట్రో ఇన్‌ఫ్రాటెక్ సంస్థ డైరెక్టర్ బొడ్డు అశోక్‌ను నిందితుడు బంగారు యాదవ్ కలిశాడు. దుండిగల్ ప్రాంతంలో సదరు సంస్థ చేపట్టాలనుకున్న ప్రాజెక్టుకు లైన్ క్లియర్ చేస్తానని నమ్మబలికాడు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో తనకు క్లోజ్ రిలేషన్స్ ఉన్నాయని చెప్పి, వివిధ విడతల్లో ఏకంగా రూ.1.70 కోట్ల నగదు, ఒక అల్కజర్ కారు, ఖరీదైన ఐఫోన్‌ను అశోక్ నుంచి నిందితుడు తీసుకున్నాడు.సుమారు 18 నెలల పాటు ప్రాజెక్టు ఇప్పిస్తానంటూ కాలయాపన చేసిన నిందితుడు, చివరకు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్.. రూ.7,042 కోట్లతో 'హెచ్‌సిటీ'

హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 'హెచ్‌సిటీ' (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) అనే బృహత్తర ప్రాజెక్టును పట్టాలెక్కించింది. గత ప్రభుత్వ హయాంలో మొదలై అసంపూర్తిగా ఉన్న వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్ఆర్‌డీపీ) పనులతో పాటు కొత్తగా గుర్తించిన ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి నగర రూపురేఖలు మార్చాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం రూ.7,042 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఇందులో సింహభాగమైన రూ.5,942 కోట్లను 'హెచ్ సిటీ' పనులకే కేటాయించడం గమనార్హం. ఈ ప్రాజెక్టు అమలును వేగవంతం చేసేందుకు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్ల కమిషనర్లు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రతివారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ప్రాజెక్టులో భాగంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలోని కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.1,090 కోట్లతో భారీ నిర్మాణాలు చేపట్టనున్నారు. దీనిని రెండు ప్యాకేజీలుగా విభజించారు. మొదటి ప్యాకేజీలో రూ.580 కోట్లతో కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్లలో రెండు స్టీల్ బ్రిడ్జిలు, మూడు అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రెండో ప్యాకేజీ కింద రూ.510 కోట్లతో ఫిల్మ్‌నగర్, రోడ్డు నంబర్ 45 జంక్షన్ల వద్ద మరో నాలుగు స్టీల్ బ్రిడ్జిలు, నాలుగు అండర్‌పాసులు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. మరోవైపు దక్షిణ హైదరాబాద్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నల్గొండ ఎక్స్ రోడ్స్‌సైదాబాద్‌ఐఎస్ సదన్ ఓవైసీ జంక్షన్ కారిడార్ ఫ్లైఓవర్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవుతో రూ.620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఫ్లైఓవర్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే పాతబస్తీ, కొత్త నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసి, హైదరాబాద్‌ను ట్రాఫిక్ రహిత నగరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

## మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం : ప్రధాని నరేంద్రమోదీ

మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో నేడు బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన 'మా మాటి మనుష్' నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.

## జీహెచ్ఎంసీలో 'ప్రజావాణి'.. మొరపెట్టుకున్న జనం

- **ఆఫీసుల చుట్టూ తిరగలేకపోతున్నామంటూ ఆవేదన**
- **ఒక్కరోజే 87 ఫిర్యాదులు.. హెడ్ ఆఫీసుకే 56 అర్జీలు**



హైదరాబాద్ ఏప్రిల్ 27 భారత శక్తి: బస్తీల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ నగరవాసులు మళ్లీ జీహెచ్ఎంసీ బాట పట్టారు. సోమవారం గ్రేటర్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి'కి ఫిర్యాదులు పోటెత్తాయి. వివిధ జోన్ల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. మొత్తం 87 ఫిర్యాదులు అందగా.. అందులో అత్యధికంగా హెడ్ ఆఫీసులోనే 56 అప్లికేషన్లు దాఖలయ్యాయి.

**సమస్యల చిట్టా ఇదీ..**

అదనపు కమిషనర్ కె. సత్యనారాయణ, యుబిడి డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జాయింట్ కమిషనర్లు జయంత్, రాజనీకాంత్ రెడ్డి, అదనపు సీసీపీ ఉమాదేవి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎక్కువగా టౌన్ ప్లానింగ్ అక్రమాలు, ఆస్తి పన్ను సమస్యలు, రోడ్ల దుస్థితిపైనే జనం ఫిర్యాదు చేశారు. జోన్ల వారీగా చూస్తే సికింద్రాబాద్ నుంచి 12, ఖైరతాబాద్ నుంచి 10 వినతులు రాగా.. శంషాబాద్, రాజేంద్రనగర్ నుంచి నాలుగేసి చొప్పున వచ్చాయి. చార్మినార్ నుంచి ఒక్కరు రాగా, గోల్కొండ జోన్ నుంచి ఒక్క అప్లికేషన్ కూడా రాలేదు.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

* **సమాచార శాఖ కమిషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి**
* **బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్**



హైదరాబాద్, ఏప్రిల్ 27 , భారత శక్తి: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) డిమాండ్ చేసింది. సోమవారం సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుందరెడ్డిని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

* **చిన్న పత్రికలకు అందని ప్రోత్సాహం**

గత రెండేళ్లుగా చిన్న, మధ్యతరహా పత్రికలు, పీరియాడికల్స్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రకటనల బిల్లులు సకాలంలో రాకపోవడం, ప్రకటనల జారీని నిలిపివేయడంతో ప్రచురణకర్తలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎంపానల్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి, ఆర్ఎన్ఐ (RNI) గుర్తింపు ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్లు కల్పించాలని కోరారు.

*అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై ఆందోళన*

జీవో 252 విడుదలైనప్పటికీ కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీలో జాప్యం జరుగుతోందని, పాత కార్డుల గడువు మరో రెండు రోజుల్లో ముగియనుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కేబుల్ టీవీ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే కార్డులు ఇచ్చేలా నిబంధనలు సవరించాలని విజ్ఞప్తి చేశారు.

* **ప్రధాన డిమాండ్లు ఇవే:**
  * బడ్జెట్ కేటాయింపు: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించాలి.
  * బకాయిల చెల్లింపు: చిన్న, మధ్యతరహా పత్రికలకు రావాల్సిన ప్రకటనల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
  * ఇళ్ల స్థలాలు & పెన్షన్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి. సీనియర్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల తరహాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
  * హెల్త్ కార్డులు:* ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు నగదు రహిత వైద్యం అందించేలా హెల్త్ కార్డులు జారీ చేయాలి.
* నిబంధనల సవరణ:* కేబుల్ టీవీ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కోసం జీవో 252ను సవరించాలి.
* కమిషనర్‌ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కోకన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎం. రవికుమార్, కోకన్వీనర్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, నాయకులు గోవింద్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.



# మల్కాజ్‌గిరిలో ఆకతాయిల ఆటకట్టించిన షీ టీమ్స్

*** మార్చి నుంచి 131 కేసులు నమోదు.. మఫ్టీలో పోలీసుల నిఘా**

మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 27 (భారత శక్తి) : మహిళలు, యువతులను వేధిస్తున్న ఆకతాయిలపై మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని షీ టీమ్స్ ఉక్కుపాదం మోపుతున్నాయి. మార్చి 16 నుంచి ఏప్రిల్ 15 వరకు వివిధ ప్రాంతాల్లో నిఘా ఉంచి మొత్తం 131 కేసులు నమోదు చేసినట్లు మహిళా భద్రత విభాగం డీసీపీ ఉషారాణి తెలిపారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్ల వంటి బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీ పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని పేర్కొన్నారు.

*పెరుగుతున్న ఫిర్యాదులు.. కఠిన చర్యలు*

ఇటీవలి గణాంకాలను పరిశీలిస్తే షీ టీమ్స్‌కు అందుతున్న ఫిర్యాదుల సంఖ్య పెరిగింది. మార్చి చివరి 15 రోజుల్లో 59 మందిని పట్టుకోగా, ఏప్రిల్ మొదటి పక్షం రోజుల్లో 72 ఫిర్యాదులు అందాయి. ఇందులో సోషల్ మీడియా వేధింపులు 23, ఫోన్ కాల్స్ ద్వారా 19, భౌతిక వేధింపులకు సంబంధించి 30 కేసులు ఉన్నాయి. ఈ వ్యవధిలో 6 క్రిమినల్ కేసులు, 19 పెట్టీ కేసులు నమోదు చేసి 38 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

**కీలక కేసులు ఇవే:**

* బ్లాక్ మెయిల్: మ్యాట్రిమోనియల్ సైట్ ద్వారా పరిచయమై ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు.
* ఇన్‌స్టాగ్రామ్ స్టాకింగ్: సామాజిక మాధ్యమాల ద్వారా యువతి నంబర్ సేకరించి కళాశాల వద్ద వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు.
* మోసం: ప్రభుత్వ ఉద్యోగిగా తప్పుడు పత్రాలతో నమ్మించి, నిశ్చితార్థం తర్వాత యువతిపై లైంగిక దాడికి పాల్పడి వరకట్నం కోసం వేధిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.
* మెట్రోలో నిఘా: మెట్రో రైలులో మహిళల కోచ్‌లో ప్రయాణిస్తున్న నలుగురు పురుషులను పట్టుకుని జరిమానా విధించారు.

**అవగాహన కార్యక్రమాలు***

* కేసులు నమోదు చేయడమే కాకుండా, ఏప్రిల్ మొదటి పక్షం రోజుల్లో 37 అవగాహన కార్యక్రమాల ద్వారా 2,319 మందికి మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. పట్టుబడిన ఆకతాయిలకు ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. వేధింపులకు గురయ్యే మహిళలు 8712662111 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఎస్ఐ మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



# గోమాతను 'జాతీయ మాత'గా ప్రకటించాలి

సరూర్ నగర్, ఏప్రిల్ 27(భారత శక్తి): దేశవ్యాప్తంగా సాగుతున్న 'గో సమ్మాన్ ఆహ్వానం అభియాన్'లో భాగంగా గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలని, గోవధను పూర్తిగా నిషేధించాలని కోరుతూ సోమవారం సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. గో రక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గోవుల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరకంటి వినోద్ కుమార్, రొక్కం ప్రవీణ్, హరి కృష్ణ, కొంగల ప్రవీణ్, గట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ మున్సిపల్ సర్కిల్ ఆఫీసులో 'లిఫ్ట్' కష్టాలు

*** మెట్లు ఎక్కలేక వృద్ధులు, దివ్యాంగుల అవస్థలు**

ఎల్బీనగర్: ఏప్రిల్ 27 (భారత శక్తి) : ఎల్బీనగర్ జోన్ హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ 3 సర్కిల్ లకు ఒకటే భవనం, ఆ బిల్డింగ్ సరూర్నగర్ లో ఉంటుంది, మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో నెలకొన్న సౌకర్యాల లేమిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు అంతస్తుల (గ్రౌండ్ + 2) ఈ భవనంలో గత కొన్ని నెలలుగా లిఫ్ట్ పనిచేయకపోవడంతో పౌరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**పనిచేయని లిఫ్ట్.. ప్రయాసతో మెట్లు**

కార్యాలయ పనుల నిమిత్తం వచ్చే వృద్ధులు, మహిళలు మరియు దివ్యాంగులు పై అంతస్తులకు వెళ్లాలంటే మెట్లు ఎక్కక తప్పని పరిస్థితి నెలకొంది. మెట్లు ఎక్కడం శారీరకంగా భారంగా మారిందని, చిన్న పని కోసం కూడా గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






**జోనల్ కమిషనర్ స్పందించాలి**

ప్రజా సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనంలో కనీస నిర్వహణ లోపించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్యను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వెంటనే దృష్టిలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

* నిరుపయోగంగా ఉన్న పాత లిఫ్టును తక్షణమే తొలగించాలి.
* దాని స్థానంలో కొత్త లిఫ్టును మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలి.
* దివ్యాంగులు, వృద్ధుల కష్టాలను గుర్తించి పాలక యంత్రాంగం వేగంగా స్పందించాలి.
* కార్యాలయానికి వచ్చే వారి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని, అధికారులు త్వరగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (భారత శక్తి): భారత్ రాష్ట్ర సమితి (భారాస) పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడ డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద భారాస పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి, నాయకత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు. ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతి, అభివృద్ధి దిశగా భారాస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు,రాజశేఖరరెడ్డి,ఆడాల రమేష్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గోవధ నిషేధన చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని అమీన్‌పూర్ రామచంద్రపురం తాసిల్దార్లకు వినతి పత్రంలు అందజేసిన రాజు ముదిరాజ్

అమీన్‌పూర్ ఏప్రిల్ 27 (భారత శక్తి ) : ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. ఏప్రిల్ 27..2026 గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు ఉదయం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో గౌరవనీయులైన రాష్ట్రపతి, గౌరవనీయులైన ప్రధానమంత్రి, గౌరవనీయులైన గవర్నర్ మరియు గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి పేరిట అమీన్పూర్ తహసిల్దార్ వెంకటేష్ కి, రామచంద్రాపురం తాసిల్దార్ సరస్వతి కి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాతను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గోవుల కోసం ప్రభుత్వం పశుగ్రాసాలను పెంచాలన్నారు.ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గో హత్యలకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి విఠల్, గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం,ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.








# విశ్వ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (భారత శక్తి): భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చైతన్యపురి డివిజన్ లో భారాస సీనియర్ నాయకుడు విశ్వ ప్రేమ్ కుమార్ అదాలత్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో స్థానిక రక్షిత హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంప్రసాద్ సౌజన్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. తదనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఉద్యమకారులు ప్రభాత్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జెండావిష్కరణ చేసి విశ్వప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రక్షిత హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది భారాస నాయకులు తోట మహేష్‌యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, నాగలక్ష్మి, నర్సిరెడ్డి, కడియం మోహన్ రాజ్, సుధాకర్, అజయ్, రామకృష్ణ, చిన్న యాదవ్,రవి యాదవ్, జలంధర్, పులి కిరణ్, కంప్యూటర్ సాయి, టిల్లు ధన్ రాజ్, ప్రశాంత్, చింటు, అఖిల్, గణేష్, శ్రీధర్, నాగరాజు, మహేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదుల వెల్లువ

*** ప్రజావాణికి పోటెత్తిన బాధితులు.. ఒక్కరోజే 43 అర్జీలు**

హైదరాబాద్, ఏప్రిల్ 27 (భారత శక్తి) : నగరంలోని వివిధ ప్రాంతాల్లో రహదారుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై సోమవారం నిర్వహించిన 'హైడ్రా' ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పబ్లిక్ రోడ్లను మూసివేయడం, పార్కు స్థలాల కబ్జాపై బాధితులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం 43 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించిన హైడ్రా అదనపు సంచాలకుడు పాపయ్య.. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు.

**ప్రజావాణిలో ప్రధాన ఫిర్యాదులు ఇవే:**

**గేట్ల పేరిట రాకపోకల బందీ:**

కీసర మండలం, కాప్రా పరిధిలోని ఓవర్సీస్ బ్యాంకు కాలనీ వాస్తవానికి గేటెడ్ కమ్యూనిటీ కాకపోయినప్పటికీ.. అక్కడ అక్రమంగా ఫెన్సింగ్‌లు వేసి గేట్లు ఏర్పాటు చేశారని శ్రీ పద్మారావు నగర్ కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దీనివల్ల సమీపంలోని నాలుగు కాలనీల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



*** రోడ్డు కబ్జా.. గల్లీ నుంచి మెయిన్ రోడ్డుకు కట్:**

కుత్బుల్లాపూర్ మండలం సురారం సిద్ధి వినాయక నగర్‌లోని 30 అడుగుల రహదారిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని స్థానికులు పేర్కొన్నారు. దీనివల్ల నర్సాపూర్ ప్రధాన రహదారికి వెళ్లే దారి పూర్తిగా మూసుకుపోయిందని ఫిర్యాదులో వివరించారు.

*** రోడ్డును కలిపేసి దుకాణాల నిర్మాణం:**

నాచారంలోని సర్వే నంబరు 157, 162 పరిధిలోని ఒక లేఅవుట్‌లో 416 గజాల ప్లాట్ ఉన్న యజమాని, పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి దానిని 639 గజాలుగా మార్చుకున్నారని ఫిర్యాదు అందింది. ఆక్రమించిన స్థలంలో షాపులు నిర్మించి అద్దెకు ఇచ్చుకుంటున్నారని, రహదారిని పునరుద్ధరించాలని బాధితులు కోరారు.

**పార్కు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు:**

జీడిమెట్ల ఎస్.ఆర్. నాయక్ నగర్ కాలనీలో 1984లో వేసిన లేఅవుట్ ప్రకారం.. 11 వేల గజాల స్థలాన్ని పార్కు, ఇతర ప్రజావసరాలకు కేటాయించారు. ఇప్పుడు ఆ ఖరీదైన స్థలం కబ్జాకు గురవుతోందని కాలనీ ప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చారు.

**సర్కారు భూమిపై కన్ను:**

షేక్‌పేట్ మండలం రోడ్ నంబరు 2లోని సర్వే నంబరు 129/11 పరిధిలో గల దాదాపు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.